VISALANDHRA VIJAYAWADA PHONE No. 376
విద్యార్థుల కల్పవృక్షం
రాగూరు ట్యుటోరియల్ కాలేజి
పేరాల - (బిరాల)
బాలురకాళ, ... ప్రత్యేక బాలికల కాళ.
P U. C, మెట్రిక్, యస్. యస్. యల్. సి.
కృతార్థులు: 1960-90%. 1961-96%. 1962-100%. 1963-83%
అన్నివసతులు ప్యాస్‌గ్యారంటీ బాంక్లు పొందంది. ఉత్తమ హాస్టలు - అత్యుత్తమ శిక్షణ
ఆర్. వెంకటేశ్వరరావు బి. ఏ,
ప్రిన్సిపాల్.

7-1568

విశాలాంధ్ర

* * * 4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 302A

విజయవాడ] 13-11-1963 * బుధవారం [సంపుటి 13 సంచిక 227

గుణాము తెలుపు
అక్షలాడులు సుపయోగించు
సాధారణము హాకెట్టు తీపు ఉప్పు
సంజీవ గూడు పంచదారలు
సమ్మతమైన ఆయుర్వేద మందులు
ఆల్‌మంట్ నరముల బలవృద్ధి టానిక్
బలాలా ఆరోగ్యము వృద్ధివరమును
బ్రుంగామలకాల లేపము
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా?

ముఖ్యసమస్యలు ప్రజలదృష్టికి రాకుండా కావలసిచేసిన యత్నం

గవర్నరు ప్రసంగంపై శాసనమండలిలో చర్చను ప్రారంభిస్తూ శ్రీ సదాశివన్ నిశిత విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, నవంబరు 12

మనరాష్ట్రాన్ని, ప్రజలను ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యలపై ప్రభుత్వం మౌనంవహించడం ద్వారా అవి సరవారి దృష్టికి ప్రజల దృష్టికి రాకుండా మరుగుపరచాలని ఉద్దేశ్య పూర్వకంగానే ప్రయత్నం జరుగుతున్నదని శాసనమండలిలో నిన్న శ్రీ ఐ. సదాశివన్ (కమ్యూ) నిశితంగా విమర్శించారు.

గవర్నరు ప్రసంగంపై శాసన మండలిలో ప్రతిపక్షం తరపున శ్రీ సదాశివన్ చర్చను ప్రారంభిస్తూ నిన్న ప్రసంగించారు.

శ్రీ సదాశివన్ చైనా దురాక్రమణనుగురించి ప్రస్తావించి, అది తీవ్రపరిస్థితిని సృష్టించిన దన్నారు అయితే అదృష్టవశాత్తూ కొలంబో ప్రతిపాదనలు కొంత ఆశాభావాన్ని కలిగిందా యనీ, కాని వాటి వలన కూడా పరిష్కారం కుదరకపోవచ్చన్నారు కొలంబో రాజ్యాలు తిరిగి ప్రయత్నం చేయబోతున్నాయనీ, ఇవైనా జయప్రదమైతే, అత్యవసర పరిస్థితి కొంగిపోగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు అత్యవసర పరిస్థితిమూలంగా అనేక మైన అభివృద్ధి ప్రణాళికలఅమలు ఆగిపోయినా యన్నారు.

రక్షణనిధి యిప్పటికీ గ్రామాల్లో వసూలు చేయబడు తున్నదనీ, అనేకచోట్ల రశీదులు యివ్వడంలేదని తెలుస్తున్నదన్నారు.

ప్రతినెలాఎంత వసూలు అవుతున్నదో మొదలుగాగల వివరాలూ, తమనిధిని వసూలు చేసేందుకు ఖర్చు ఎంత అవుతున్నదో తాను తెలుసుకోగోరుతున్నానని శ్రీసదాశివన్ అన్నారు.

ప్రణాళికా ఖర్చునుగురించి మోహమాటం లేకుండా చెప్పినందుకు గవర్నర్‌కు శ్రీ సదాశివన్ కృతజ్ఞతను వెల్లడించారు.

రాష్ట్రబడ్జెట్ కేటాయింపులు ఏప్రిల్‌లో జరిగినప్పటికీ చేసే ఖర్చుసంవత్సరాంతపుదిగా అయిన నాలుగు నెలల్లోనే చేయడం, తత్ఫలితంగా ఎంతగానో దుబారా జరగడం, యేటా మన అనుభవమేనని శ్రీ సదాశివన్ తెలుపుతూ ప్రణాళికకు సంబంధించిన అయిన రెండు సంవత్సరాల్లో యేడాదికి 77కోట్ల రూపాయలు చొప్పున చేసేఖర్చులో ఎలాంటి దుబారా వుండకుండా చేయాలనికోరారు.

నాగార్జునసాగర్ బాధ్యత

నాగార్జునసాగర్ ప్రాజెక్టును నిర్మించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకొనడంలేదో ప్రతి ఒక్కరికీ అగమ్యగోచరంగా వుందని శ్రీ సదాశివన్ అన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వ శక్తికిమించిన పని అందరికీ తెలిసిందే. నాగార్జునసాగర్‌కు ఖర్చుపెడుతున్న డబ్బును రాష్ట్రప్రభుత్వం ఇతర ఉపయోగకరమైన ప్రాజెక్టుల నిర్మాణానికి, పరిశ్రమల స్థాపనకు వినియోగింపదవచ్చు. జాతీయఅభివృద్ధి సమితి సమావేశంలో మన ముఖ్యమంత్రి చేసిన ప్రసంగానికి హర్షం వెలిబుచ్చుచున్నా, నాగార్జున సాగర్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే తీసుకోవాలనే విషయంలో మన రాష్ట్రంలో పెద్దఎత్తునఆందోళనచేయవలసివుంది

ఆ తరువాత శ్రీ సదాశివన్ ప్రణాళిక సాధించిన విజయాలను, ముఖ్యంగా వ్యవసాయోత్పత్తిని గురించి ప్రస్తావించి, అది ఏమాత్రం సంతృప్తికరంగా లేదన్నారు. మద్రాసు రాష్ట్రంతో పోల్చిచూస్తే లక్ష్యాలను పూర్తిచేయడంలో ఆంధ్ర చాలా వెనుకబడివుంది మద్రాసు రాష్ట్రంలో 1961 లో సాగులోకి తెచ్చిన భూమి 298 లక్షల యకరాలైతే ఆంధ్రలో 178 లక్షల యకరాలు మాత్రమే. ఆంధ్రలో ఉత్పత్తిచేసిన ఆహార ధాన్యాల విలువ 305 కోట్లు అయితే మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తి అయిన దానివిలువ 307 కోట్ల రూపాయలు అలాగే నూనెగింజల విషయంలో ఆంధ్రలో 48 కోట్ల రూపాయలు అయితే మద్రాసులో 80 కోట్ల రూపాయల విలువగల నూనెగింజలను ఉత్పత్తిచేస్తున్నారు

పంచదార ఆంధ్రలో 29 కోట్ల రూపాయల విలువగలది ఉత్పత్తి అవుతూవుంటే మద్రాసులో 42 కోట్ల విలువగల పంచదారను ఉత్పత్తి చేస్తున్నారు ఆంధ్రలో యకరానికి సగటు ఆదాయం 188 రూపాయలైతే, మద్రాసులో 530 రూపాయలు ఆంధ్రలో రైతుల తలసరి ఆదాయం 365 రూపాయలైతే మద్రాసులో 530 రూపాయలు. వ్యవసాయ ఆదాయం ఆంధ్రలో 23.5 శాతం పెరిగితే మద్రాసులో 50.7 శాతం 1955-1961 మధ్యలో పెరిగింది.

"ప్రణాళికా ప్రయోజనాలను గురించి ఎవరికీ వివాదంలేదు అది ఎలా అమలు జరుగుతున్నదిః దానివల్ల ఏవర్గం లాభపడుతుంది అనేదే సమస్య"

"నాలవ ప్రణాళికను రూపొందించేప్పుడు సలహా సంఘమొక్క సలహాల మీదనే ప్రభుత్వం ఆధారపడరాదు. శాసనసభ్యులు, వివిధ రాజకీయ పక్షాల అభిప్రాయాలనుకూడ తీసుకోవాలి. ప్రణాళికను రూపొందించడంలో ప్రజలుకూడా భాగస్థులవ్వాలి."

'పంచాయతీరాజ్ సంస్థలు జాల గ్రామాలలో 5 చేత 8 మందికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. ఎరువులు, బావుల సబ్సిడీలు, రోడ్డు కంట్రాక్టులు గ్రామాలలోని కొద్దిమంది వ్యక్తుల గుత్తాధిపత్యంగా తయారయ్యాయి. ఇది పాలకవర్గం గుప్పెట్లో అధికారాన్ని ఉంచటానికి ప్రభుత్వం చేపట్టిన విధానం. ప్రజలు పెట్టుకున్న విశ్వాసనలకు సమాధానాలు లేవు. నెలల తరబడి ఈ విశ్వాసలన్నీ అధికారుల చేతుల్లో కుప్పలుగా పడిఉంటున్నాయి.

"బ్లాకు అధ్యక్షుడుకిగాని, సమితి అధ్యక్షుడికి గాని పూర్తిగా నిధులనలు తెలియవు. గ్రామాలలో ఈ సంస్థలు అనవసర కాలవాలంగా రయారయ్యాయి. చివరకు ముఖ్యమంత్రి కూడ సమితుల పరిపాలనా తీరును విమర్శించారు. ఈ సమితులకు ఎంతడబ్బు ఖర్చుపెట్టినా ప్రజలకు వచ్చేలాభం మాత్రం సూన్యం."

"రాష్ట్రంలోకొత్తపరిశ్రమలను ప్రారంభించే స్థితిలో ప్రభుత్వం లేదు ఐనప్పటికీ ప్రభుత్వ రంగంలో ఉన్నపరిశ్రమలను ప్రైవేటురంగానికి దఖలు పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడుతుంది. రాజమండ్రి పేపరుమిల్లును ప్రయివేటు రంగానికి ఒదలివేయడానికై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దీనినేసూచిస్తోంది." అని శ్రీ సదాశివన్ అన్నారు.

"రోడ్డు రవాణా కార్పొరేషన్ అమలుజరుగుతున్న తీరునుబట్టి చూస్తే ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా జాతీయం చేయబడినపరిశ్రమలలో అసమర్థతను పోషిస్తుందా అనే అనుమానాన్ని కలుగచేస్తుంది. ఆ విధంగా ప్రభుత్వరంగంలో అసమర్థతను మూటగట్టుటద్వారా ఆ పరిశ్రమలను ప్రయివేటు రంగానికి మార్చడానికి సాధనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు అనుమానించవలసి వస్తుంది.

"శ్రీ ఎస్. వి. గాడ్గిల్ చెప్పిన ప్రకారమే ధరలు 35 శాతం పెరిగాయి వ్యాపారులుండి అప్పులు పొందుటద్వారా, నిల్వలను కొనుగోలు చేసి,నిల్వలు పోయటంద్వారా పెద్దవ్యాపారస్తులు బాగా లాభాలు గుంజుతున్నారు అదే సమయంలో ప్రత్యక్ష, పరోక్ష పన్నులతోను, ధరల పెరుగుదలతోను రైతులు తీవ్ర బాధలకు లోనవుతున్నారు"

"అదనపు భూమిశిస్తుతోపాటు గత సంవత్సరం ప్రభుత్వం బకాయిలను బలవంతంగా వసూలు చేసింది ఇవి ప్రజలలో తీవ్ర ఆగ్రహానికి గురయింది.

అదనపు భూమిశిస్తు చట్టాన్ని అమలు పరచటంలో ఏ మాత్రం న్యాయం లేదు ఈ చట్టాన్ని వెనువెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పటికన్నుడే కొన్ని రాష్ట్రాలు ఉపసంహరించుకున్నాయి 'అని శ్రీ సదాశివన్ అన్నారు.

కాంబోడియాలో బ్యాంకులు, దిగుమతిసంస్థల జాతీయకరణ

వచ్చేజూలైనాటికిపూర్తికాగలవనిసిహనౌక్ ప్రకటన

కాంబోడియా, నవంబరు 11

వచ్చే జులైనుండి కాంబోడియాలో బ్యాంకులను జాతీయం చేస్తామని, వచ్చే జనవరినుండి దిగుమతుల సంస్థలను రద్దుచేసి వాటిస్థానే ప్రభుత్వ సంస్థలు కార్యకలాపాలను నిర్వహిస్తాయని కాంబోడియా ప్రధాని సిహనౌక్ నేడు ప్రకటించారు.

కాంబోడియా రబ్బరుతోటలను జాతీయం చేసే సమస్య లేదని, అంతే అది పశ్చిమదేశాలు అవలంబించే వైఖరినిబట్టి ఉంటుందని ఆయన అన్నారు.

తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారానికి "స్వేచ్ఛా ప్రేమ" డెలాలు బలపడుతున్నాయని కూడ ఆయన తెలియచేశారు. సిహనౌక్ అమెరికాను ఉద్దేశించే ఇలా అన్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆర్థిక నిర్మాణంలో సంస్కరణలు తీసుకురావటమే కాంబోడియా రక్షణకు గల మార్గాలలో ఒకటని ఆయన అన్నారు.

కాంబోడియా ఎదల పశ్చిమదేశాల వైఖరిని తాను పరిశీలించుతున్నట్టు ఆయన అన్నారు.

ప్రస్తుతమున్న కాంబోడియా ఆర్థిక నిర్మాణం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తోడ్పడటంలేదని, అధికార దుర్వినియోగం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ప్రయివేటు బ్యాంకులు రద్దుకావటానికి కిహపాలపాటు పృవధినిచ్చామని, మొత్తం ప్రయివేటు బ్యాంకులు నిర్వహిస్తున్న కార్యకలాపాలన్నిటినీ కాంబోడియా జాతీయబ్యాంకు నిర్వహిస్తుందని సిహనౌక్ అన్నారు.

సెంటో నావికా విన్యాసాలు ప్రారంభం

కరాచి, నవంబరు 12

ప్రతి సంవత్సరం ఉత్తర అరేబియా సముద్రంలో జరిగే సెంటోనావికా విన్యాసాలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి.

ప్రతి సంవత్సరం జరిగే సెంటో శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ విన్యాసాల్ని పాకిస్తాన్ నావికాసైన్యం రూపొందించింది ఈ విన్యాసంలో అమెరికా, బ్రిటన్, పాకిస్తాన్, టర్కీ, ఇరాన్‌లకు చెందిన విమాన వాహక నౌకలు, క్రూయిజర్లు, జలాంతర్గాములు ఈ విన్యాసంలో పాల్గొంటాయని అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు

నవంబరు 23 తేదీకి ఈ విన్యాసాలు పూర్తవుతాయి

బర్డ్వాన్ స్థానానికి ఎస్. సి. ఛటర్జీ పోటీ

పౌరహక్కులసంఘ అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 11

అఖిలభారత పౌరహక్కుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. సి ఛటర్జీ తాము బర్డ్వాన్ పార్లమెంటు స్థానానికి పోటీ చేయదలచానని ఒక ప్రకటన చేశారు.

సాధారణ ఎన్నికలలో ఈ స్థానాన్ని కాంగ్రెసు గెల్చుకొంది, కాని ఎన్నికల పిటీషను విచారణలో ఆ ఎన్నిక రద్దుచేయబడి త్వరలో ఉపఎన్నిక జరుగవలసివుంది.

శ్రీ ఛటర్జీ తాము స్వతంత్రుడుగా పోటీ చేయనున్నానని, తటస్థ విధానం ప్రపంచశాంతి విధానాలను బలపరుస్తానని, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను సమర్థించడంలో దేశభక్తులయిన అభివృద్ధికర శక్తులందరితో చేరుటకు కలుపుతాయని ఆత్రకటనలో తెలిపారు

త్రిపురలో జోరబడి పాకిస్తానీయుల దుండగాలు

అగర్తలా, నవంబరు 11

పాయుధ బలాల తోడ్పాటుతో పాకిస్తాన్ జాతీయులు త్రిపురలోని ధర్మనగర్ సబ్‌డివిజన్‌లోకి చొచ్చుకు వచ్చి కొంతమంది మత్స్య పారిశ్రామికులను, వారి బోటులను, వలలను ఎత్తుకుపోయారని త్రిపుర ప్రభుత్వానికి సమాచారం అందింది అదే విధంగా అమర్‌పూర్ సబ్‌డివిజన్‌లోని ఒకప్రాంతంలోకికూడా కొంతమంది పాకిస్తాన్ జాతీయులు చొచ్చుకువచ్చారని మరొకసారి సరిహద్దును దాటి పశువులు తోలుకు పోయారనికూడ కొన్ని వార్తలు వచ్చాయి.

ఈ పదనలపై పాక్ అధికారులకు త్రిపుర ప్రభుత్వం తీవ్ర నిరసనను తెలియచేసింది.



శాసనసభలో ప్రజల కోర్కెలపట్ల మంత్రుల మొండివైఖరి

విద్యామంత్రుల సభలో ప్రతిష్టంభన

సెకండరీ విద్యాపథకం

న్యూఢిల్లీ, నవంబర్ 11

సెకండరీ విద్యావిధానానికి దేశవ్యాపితంగా ఒకే ఒక పథకాన్ని రూపొందించే విషయం, సెకండరీ విద్య ఎన్ని సంవత్సరాలుండాలనే అంశంపైనా ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న రాష్ట్ర విద్యామంత్రుల, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశంలో ప్రతిష్టంభన యేర్పడినట్లు తెలియవచ్చింది

విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరేముందు 12 సంవత్సరాలపాటు సెకండరీ విద్యాభ్యాసం చేసివుండాలనే అంశంపై వీరు ఒప్పందానికి రాలేకపోయారు

మధ్యప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, తమ రాష్ట్రంవంటి బరుగు రాష్ట్రాలలో యింత దీర్ఘ వ్యవధి ఆవరణ సాధ్యంకాదని చెప్పారు. దేశమంతటా 12 సంవత్సరాలపాటు విధిగా సెకండరీ విద్యవుండాలనే నియమానికి అన్ని రాష్ట్రాలు కట్టుబడివుండాల్సిన అగత్యమేమీ లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ చెప్పారు.

ఈ సమావేశానికి కేంద్ర విద్యా, శాస్త్రీయ పరిశోధనశాఖా మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహిస్తున్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు

కర్ణాటక కమ్యూనిస్టుపార్టి ఖండన

బెంగుళూరు, నవంబరు 12

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్ట కాలపరిమితిని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కర్ణాటక్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం నేడు తీవ్రంగా విమర్శించింది.

రాష్ట్ర ప్రభుత్వం నడుపుకున్న వైకిల్ ఫ్యాక్టరీని ప్రయివేటు రంగానికి దఖలు పరచే ప్రతిపాదనపై కమిటీ తీవ్ర ఆందోళనను వ్యక్త పరచింది.

గుంటూరు ఆనకట్టు నిర్మాణంలో లోసుగు

యంత్రాలు లేక నిర్ణయించిన ఎత్తువరకు కట్టలేదని శాసన సభలో మంత్రి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 12

యంత్రాలు లేనందువల్ల ఎగువ సీలేరు పథకంలో భాగమైన గుంటూరు ఆనకట్టను ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలమధ్య జరిగిన ఒప్పందం నిర్దేశించిన ఎత్తుకు నిర్మించలేదని, నేడు శాసన సభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ ఎస్.వి సుబ్బారెడ్డి చెప్పారు.

ఈ విషయమై ఇంతకన్న ఎక్కువ వివరాలు ప్రస్తుతం ఇవ్వలేనని కూడ అన్నారు.

ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలమధ్య ఒప్పందంలోని అంశాలపై వచ్చిన ప్రశ్నలకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానం చెప్పుతూ పైవిషయాన్ని వెల్లడించారు ఒప్పందంపాఠాం శాసనసభ్యులకు అందచేశారు.

శ్రీ నాదెళ్ల గోపాలకృష్ణయ్య అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ మంత్రి ఇలా అన్నారు.

ఉభయ ప్రభుత్వాల మధ్య లోగడ జరిగిన ఒప్పందం స్థానే కొత్త ఒప్పందం జరిగినందువల్ల ఆంధ్రప్రభుత్వానికి, సభ్యుడు అంటున్నట్లు తొమ్మిదికోట్లు నష్టంరాదు. బలిమెల ఆనకట్టను ఇంపై నాలుగుకోట్లు ఖర్చవుతుందని అంచనా ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నైందు కోట్లు చెల్లించాలి ఆనకట్ట నిర్మాణ వ్యయం పెరిగినప్పటికీ, మనం పన్నెండు కోట్లకన్న ఎక్కువ చెల్లించవలసిన అవసరంలేదు.

బలిమెల ప్రాజెక్టు ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలు కలిసి నిర్మించే ఎతకపనీ. ఖాయంటు బోర్డు ఒకటి వున్నదనీ, ఈ ప్రాజెక్టు నీళ్లలో మన రాష్ట్రం సగం ఉపయోగించుకుంటుంది కాబట్టి, ప్రాజెక్టు వ్యయంకూడభరించవలసివస్తుందని మంత్రి అన్నారు.

బలిమెల ఆనకట్ట నిర్మించ కున్నప్పటికీ మన వాటా నీళ్ళు మన రాష్ట్రానికి ప్రవహిస్తాయనీ. బలిమెల ఆనకట్ట నిర్మాణంవల్ల మనకు రావలసిన నీటిని ఒరిస్సా ప్రభుత్వం విరుదు చేయవలసిన ప్రమేయం ఏర్పడిందికదా అని శ్రీ విశ్వనాథం ప్రశ్నించారు.

దానికి మంత్రి సమాధానం చెప్పుతూ ఇలా అన్నారుః

బలిమెల డాం నిర్మించకపోయినా మనకు వచ్చే నీళ్ళు వస్తాయనడం వాస్తవమే, అయితే డాం నిర్మాణంవల్ల నీళ్ళు క్రమంగానూ, నిర్ణీతమంగాను ప్రవహిస్తాయి. అది మనకు లాభదాయకం"

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఖాయింటుబోర్డులో మన రాష్ట్ర ప్రతినిధిగా డాక్టర్ రావు ఉండేవారనీ, అయన కేంద్ర మంత్రిగా నియమింపబడిన తరువాత బోర్డులో మన రాష్ట్ర ప్రతినిధి ఎవ్వరూచేరని మంత్రి చెప్పారు. కాని ఇందువల్ల మనం ఆ దుర్భహమనిన అవసరంలేదనీ, ఖాయింటు బోర్డు తయారుచేసే ప్రాజెక్టు నమూనాలు కేంద్ర జల విద్యుత్ కమీషన్ ఆమోదం పొందవలసి వుంటుందనీ, కేంద్రంలో డా కె. యల్. రావు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక వ్యవహారాలను జాగ్రత్తగా కనిపెడుతూ వుంటారని మనం అశించవచ్చునని మంత్రి అన్నారు.

సిరియా మంత్రివర్గం రాజీనామా

డమాస్కస్, నవంబరు 12

సిరియా ప్రధాని సాలా బితార్, అతని మంత్రివర్గమూ నేడు రాజీనామా ఇచ్చింది.

శక్తివంతమైన ప్రజాసేవ: క్రమబద్ధమైన ఆంతరంగిక చర్చలు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయాలను వివరిస్తూ శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, నవంబరు 12

అదనపు శిస్తురద్దు, బంజర్ల సక్రమ పంపకం మొదలైన ప్రజా సమస్యలపై పార్టీ సభ్యులు యావత్తూ ఆందోళన సాగించి, అవసరమైతే జనవరి ఆఖరుకు సత్యాగ్రహానికి ప్రజలను సన్నద్ధులను చేయాలనీ, క్రమబద్ధమైన, స్వేచ్ఛాయుతమైన ఆంతరంగిక చర్చలు కొనసాగించటంద్వారా పార్టీలో నేడున్న విభేదాలను పరిష్కరించుకోవాలనీ, ఇటీవల హైద్రాబాద్‌లో సమావేశమైన ప్రదేశ్‌కమ్యూనిస్టు సమితి తీర్మానించింది ఈ తీర్మానాలను వివరిస్తూ ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు. శక్తివంతమైన, ప్రజా సేవను, క్రమబద్ధమైన స్వేచ్ఛాయుతమైన పార్టీ ఆంతరంగిక చర్చలలో జోడించుటద్వారానే, పార్టీఐక్యత, క్రమశిక్షణ, ప్రజాశ్రేయస్సు కాపాడటం సాధ్యమని వారు తెలియజేశారు

శ్రీ రాజశేఖరరెడ్డి తమ ప్రకటనలో ఇలా అన్నారుః

"ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి అక్టోబరు 28 నుండి నవంబరు 8వ తేదీవరకు మధ్య మూడురోజుల విరామంతో హైద్రాబాద్‌లో సమావేశమైంది. సమావేశానికి 92 మంది సభ్యులు హాజరయ్యారు. పార్టీని ప్రజలను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను చర్చించారు.

అదనపు భూమిశిస్తుబిల్లు తొందరగా చట్టమొనరించి వర్షాకాలం పూర్తయిన సమస్యను సమావేశంవారు మొదట చర్చించారు.

ఇతర పార్టీలతో కలిసి గత సంవత్సరం పార్టీ ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన జరిపింది. ఈ అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా ప్రజలు సత్యాగ్రహం చేయడానికి ప్రజలు సన్నద్ధులయ్యారు. సరిహద్దుపై చైనా దాడివలన ఈ సత్యాగ్రహాన్ని వాయిదా వేయవలసి వచ్చింది.

బంజరు భూమును వ్యవసాయ కార్మికులకు పంచి పెట్టే సమస్య కూడా అసక్తికరంగా నిలిచిపోయింది. గత సంవత్సరం తలపెట్టిన సత్యాగ్రహోద్యమంతో ఇదొక ప్రముఖ సమస్యగా ఎదుటకు వచ్చింది. భూమిలేని పేదలకు భూమి యివ్వకుండా నిరాకరించడానికి ప్రభుత్వం అనేక సాకులను అవలంబించింది. సమావేశంలో ఈ సమస్యను కూడా చర్చించారు

జనపరిలో సత్యాగ్రహం

అదుపేత ఈరెండు సమస్యలపై యితర పార్టీల సహకారంతో జనపరి నెలలో పెద్ద యెత్తున సత్యాగ్రహం సాగించడానికి ప్రజలను సమీకరించాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది

విపులమైన మద్యపాన నిషేధచట్టాన్ని రద్దుచేసినట్లయితే అదనపు భూమిశిస్తును రద్దుచేయడానికి అవసరమైన ఆదాయం లభించుటకుంది రాష్ట్ర కమ్యూనిస్టుసమితి అభిప్రాయపడుతూంది

వ్యవసాయ కార్మికుల వేతనాల సమస్యకు కూడా సమావేశం చర్చించింది.

ఆంధ్రప్రదేశ్ రెండు మండలాలుగా విభజించి మొదటి మండలంలో రు 1-8-0, రు 2-0-0 లు రెండవమండలంలో రు 1-0-0 రు 1-8-0 ఉండాలని కోరడానికి నిశ్చయించింది పాలేళ్లకు మొదటి మండలంలో నెలకు కిళ్ళ బస్తాధాన్యం, రెండవ మండలంలో 1½ బస్తాలధాన్యాలు జీతాలయివ్వాలన్నకోర్కెలను రూపొందించారు. ఈ కోర్కెల వెనుక వ్యవసాయ కార్మికులను సమీకరించవలసిందిగా

(మిగతా 5 వ పేజీలో)

లైసెన్సు లేని మందుకొట్ల ఆచూకీ

అందించవలసిందిగా కృష్ణా జిల్లా కలెక్టరు విజ్ఞప్తి

మచిలీపట్నం, నవంబరు 11

మందుసామాగ్రి పేలదంవలన కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో ఈ నెల 6వ తేదీన ఒకభవనం కూలిపోయింది. ఆ యింటి యజమాని శ్రీ పైడిపాటికృష్ణారావుకుటుంబంలోనివారువినిమిదిమందీ పైవారు ముగ్గురూ ఆ ప్రమాదానికి గురిఅయి చనిపోయారు. సబ్ డివిజనల్ మాజిస్ట్రేటూ, ప్రేలుడు పదార్థాల అసిస్టెంట్ ఇన్‌స్పెక్టరూ ఆ విషయంలో దర్యాప్తు చేస్తున్నారు ఈ ప్రమాద ఫలితంగా నష్టపడిన ఇరుగుపొరుగు కుటుంబాలు ఒక్కొక్క దానికి రు 50 లు వివాహం కలక్టరు కానుకను చేశారు.

దీనిని వివరిస్తూ కృష్ణాజిల్లా కలక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఐ. ఏ' ఎస్. ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

"జగ్గయ్యపేటలోనేకాదు మరెక్కడైనా లైసెన్సులు లేకుండా మందు సామగ్రి తయారు చెయ్యడం జరుగుతూవుంటే బహిరంగంగానో, రహస్యంగానో అవ్యక్తాంతాన్ని స్థానికరౌడీలెన్యూ ఉద్యోగులకో, పోలీసు ఉద్యోగులకో ఇవ్వవలసిందని ప్రజల్ని కోరుతున్నాం."

అస్వస్థతగా వున్న డాక్టర్ జీవరాత్ మెహతాను ఢిల్లీ అసుపత్రిలో శ్రీ నందా చూసి వచ్చారు.

యస్. జి. వో. లకు కరువు భత్యం పెంచాల్సిన ఆవశ్యకత

శాసనసభ రెండోరోజు చర్చ సందర్భంలో అన్నిపక్షాల సభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, నవంబరు 12

యస్. జి వోలకు అధిక ధరల ఆలవెన్సు పెంచాలనే డిమాండును శాసనసభలో గవర్నరు ప్రసంగంపై రెండవరోజు చర్చలో ఏకగ్రీవంగా అన్నిపక్షాలకు చెందిన సభ్యులు బలపరచారు.

ఆంధ్ర పేపర్‌మిల్లును ప్రభుత్వం, ప్రయివేటు కంపెనీకిఇవ్వరాదంపేయమైన ప్రతిపక్షసభ్యులు ప్రస్తావించారు పేపరుమిల్లును ప్రయివేటు రంగానికి ఇవ్వరాదని ప్రతిపక్షసభ్యులు అచ్చి రంగా కోరారు. కాని కాంగ్రెస్ సభ్యులు ఈ విషయంలో విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు. కొందరు ప్రభుత్వ తీర్మానం సమర్థింపగా మరికొందరు వ్యతిరేకించారు ప్రభుత్వం చేతిలో కంట్రోల్ ఉంచుకొని, దానిని ప్రయివేటు రంగాని కివ్వాలని ఒక సభ్యుడు అన్నాడు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొతు లక్ష్మన్న, యు. డి. యఫ్. నాయకుడు శ్రీ కె. వి నారాయణరెడ్డి మాట్లాడారు.

శ్రీ గొతు లక్ష్మన్న, రైతులపై అధిక శిస్తులను ఉపసంహరించుకోవాలని గట్టిగా కోరారు, పెద్దూడ్డా తరగతుల వెనుకబడ్డ జాతుల రిజర్వేషన్లు, సదుపాయాల విషయమై శ్రీ లక్ష్మన్న ప్రసంగించారు.

ఆంధ్ర శాసనసభ సమావేశం

డిసెంబరు 11 వరకు కొనసాగింపు

హైద్రాబాద్, నవంబరు 12

ఆంధ్ర శాసనసభ సమావేశం డిసెంబరు 11 వ తేదీవరకూ కొనసాగగలదని నిన్న సభలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు ప్రకటించారు.

నకిలీ మందుల నిరోధిస్తూ బిల్లు

మందుల దుకాణాల సంఘం ఆందోళన

విజయవాడ, నవంబరు 10

ఆంధ్ర ప్రదేశ్ మందుల దుకాణాల వారి సంఘ సమావేశం 8 వ తేదీన విజయవాడలో శ్రీ డి. వి. కృష్ణమూర్తి బి. ఏ. ఎల్. గారి అధ్యక్షతన జరిగింది శాసనసభ్యులు శ్రీ టి. వి. యస్. తలపతిరావుగారు ఉపన్యసించారు.

"నకిలీమందులు, సవ్యకరమైనవి మార్కెట్టులో అక్కడక్కడ నిలవ చేశారు. అటువంటి మందులమ్మేవారిని శిక్షించేందుకు ప్రభుత్వము తలపెట్టింది. తప్పులేదు. అయితే ప్రభుత్వపు బిల్లువలన న్యాయంగా వ్యాపారం చేసుకొనేవారిని ఇబ్బందిపెట్టే అవకాశం వుంది. ఆ విషయం ప్రభుత్వదృష్టికి తెచ్చేటందుకు లైసెన్సులు పొందుకోవటం ఒకమార్గం."

ఇందూరులో 12 మంది జనసంఘ బాలంటీర్లను పోలీసులు అరెస్టుచేశారు.

విశాలాంధ్ర

కరువు భత్యం

ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యాన్ని పెంచాలనే కోర్కె అతిన్యాయమైనది. దేశంలోనికొన్ని పరిశ్రమలలో కార్మిక వర్గం దృఢమైన పోరాటాల ఫలితంగా ఈ హక్కును సాధించుకున్నది. కాని పెచ్చు పరిశ్రమలలో నేటికీ ఈ సూత్రం అమలు జరగటంలేదు.

పరిపాలనా యంత్రాంగాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రంలోని లక్షలాది యస్. జి. వోలు, ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యాన్ని పెంచాలని ఇటీవల రాష్ట్ర వ్యాపిత ప్రదర్శనలు చేశారు. సభలలో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

కాని నసేమిరా అందుకు వీలు కాదుఅని ఆర్థికమంత్రి బ్రహ్మానంద రెడ్డి శాసనసభలో ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

ప్రైవేటు రంగానికి ఆదర్శప్రాయంగా ఉండవలసిన ప్రభుత్వం తన క్రింది ఉద్యోగుల విషయంలోనే పై ఆదర్శాలను మంటగలిపి, అన్యాయంగా ప్రవర్తిస్తున్నది.

ప్రభుత్వ ఆహార విధానం ఫలితంగా, అటు రైతుకు సరసమైన ధర లభించడం లేదు. వినిమయ దారుకు చౌకగా ధాన్యం లభించటం లేదు. రైతులనుంచి చౌకగా ధాన్యం కొని నిల్వచేసి, అధికధరలకు అమ్మే దళారీ వ్యాపారస్తులే ఎల్లప్పుడూ లాభపడుతూ ఉన్నారు

ఈ దళారీవ్యాపారులకు ఎక్కడ 'ఇబ్బంది' కలుగుతుందోనని, కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి బ్యాంకులు, విరివిగా అప్పులిచ్చే ఏర్పాటుకూడా చేయించారు.

ప్రభుత్వ విధానాలు ధరలను అదుపులో పెట్టటానికిబదులు, ధరల పెరుగుదలకు, దళారీల అధికలాభాపేక్షకు తోర్పడుతున్నాయి.

ధరల పెరుగుదలను అరికట్టలేని ప్రభుత్వం, ఆ పెరుగుదల కనుగుణంగా కరువు భత్యాన్ని పెంచటం కనీసధర్మం. కాని ఆ కనీస కర్తవ్యాన్నికూడా ప్రభుత్వం నిర్వర్తించటంలేదు.

ప్రభుత్వంఇప్పటికేఉద్యోగులన్నత భత్యాలనిమిత్తంప్రభుత్వాదాయంలో 31.84 శాతం ఖర్చుచేస్తున్నదనీ, యస్. జి. వో. ల కోర్కెలను ఆమోదిస్తే ఈ శాతం మరింత పెరుగుతుందని ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి గారొకవాదన చేస్తున్నారు.

కాని ఈ మొత్తంలో ఉన్నతోద్యోగులన్నతాల తెంతఖర్చవుతున్నదీ చిన్నతరహా ఉద్యోగుల తెంత ఖర్చవుతున్నదీ అనే విషయాన్ని మాత్రం ఆయన చెప్పలేదు.

వెయ్యి రూపాయలకు పైబడిన ఆఫీసర్ల జీత నాతాలను, ప్రయాణ ఖర్చులను తగ్గించడం ద్వారా, ప్రభుత్వం ఎంతో పొదుపు చేయకలదు. ఏఉద్యోగినెలకు రు 500 లకంటె హెచ్చు జీతం పొందరాదనే కరాచీ కాంగ్రెసు మహాసభతీర్మానం నేటి మంత్రులకు గుర్తు కూడా లేనట్లుంది.

క్రిందితరగతి ఉద్యోగుల, కార్మికుల జీత భత్యాలను పెంచాలని కోరినప్పుడల్లా ప్రభుత్వం ధనాభావం అనే వాదనను వల్లిస్తూనే ఉంది. నైజాంపంటి, మాజీసంస్థానాధీశులకు రాజ భరణాలు చెల్లించే విషయంలో గాని, నిరర్థకమైన ఆడంబరాలకుగాను లక్షలకు లక్షలు ఖర్చుచేసే విషయంలోగాని, ధనాభావం, అనే మాటే మన మంత్రులకు జ్ఞప్తికిరాదు.

ప్రభుత్వం ఎన్నివాదనలు చేసినా ఒకటిమాత్రం సత్యం.

ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. ఈ పెరుగుదల నరికడుతున్నామని ప్రభుత్వం పదే పదే చేసే ప్రకటనలన్నీ నీటి మూటలని ప్రజలు అనుభవంలో గుర్తిస్తున్నారు. అర్థాకలితో యస్. జి. వో.ల, తదితర పేద ఉద్యోగుల కుటుంబాలు అలమటిస్తున్నాయి. ఈవాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకొని ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యం పెంచాలనే కోర్కెలోజు రోజుకూ మరింత బలం పుంజుకుంటున్నది.

ఈ కోర్కెలనుగాని, ఈకోర్కెల వెనుక సమీకృతమౌతున్న లక్షలాది యస్. జి. వో.ల తీవ్ర అసంతృప్తిని గాని, ధనాభావం అనే మంత్రుల సమాధానాలు ఏమాత్రం తీర్చలేవు

జాతీయశాసనసభ ప్రథమ సమావేశంలో బెన్‌బెల్లా ప్రసంగం

అల్జీర్స్, నవంబరు 11

మొరాకో సరిహద్దులో శాంతి నెలకొనివస్థే భావించవచ్చునని అల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా నేడిక్కడ ప్రకటించారు.

అల్జీరియా జాతీయ శాసనసభ ప్రథమ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ అల్జీరియా మొరాకోలమధ్య సంధానము పరిష్కరించేందుకై శుక్రవారంనాడు అడిస్ అబాబాలో జరిగే ఆఫ్రికా విదేశాంగమంత్రుల సమావేశాన్ని ప్రస్తావించారు.

బెన్‌బెల్లా ప్రసంగించే ముందు సరిహద్దులో మృతి చెందిన అజ్ఞాతార్థాం సత్యులంతా ఒక నిముషంపాటు లేచి నిలబడ్డారు.

కాంగో నదీముఖద్వారంలోకి నౌకల ప్రవేశాన్ని నిషేధించే పోర్చుగీసు విధానాన్ని బెన్‌బెల్లా తీవ్రంగా విమర్శించారు.

పోర్చుగీసు వెనకేసుకులకు లొంగే సమస్య లేదని, కాంగోకు అన్నిరకాల సహాయాన్ని అల్జీరియా అందచేస్తుందని బెన్‌బెల్లా అన్నారు

పూంచ్ ప్రాంతంపద్ద భారతదేశం దురాక్రమణచేసిందట

పాక్ పత్రికల ఆరోపణ

కరాచి, నవంబరు 11

కాశ్మీరులోని పూంచ్ ప్రాంతంవద్ద భారత సైనికులు దురాక్రమణ చేశారని ఆరోపిస్తూ పాకిస్తాన్ ఎస్పోనియేటెడ్ ప్రెస్ నేడుప్రచారంలో పెట్టింది.

చాకనాట్‌వద్ద దురాక్రమణ జరిపిన తీరులోనే ఇది కూడ జరిగిందని 'ఆజాద్ కాశ్మీర్' ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేసినట్టు ఈ వార్తా సంస్థ ఉల్లేఖించింది.

ఆ వార్తాసంస్థ ప్రకటించిన అభాండాలలో కొన్ని మచ్చుతునకలు.

"శ్రీనగర్‌లోనున్న కీలుబొమ్మ ప్రభుత్వ అధికారాన్ని గుర్తించాలి లేదా తమ ఇండ్లనుండి వెళ్ళిపోవాలని 'ఆజాద్ కాశ్మీర్'లో పోలీస్ గ్రామంలోని ప్రజలను భారతసైనికులు బెదరించారు."

"బలప్రయోగంతో పోలీస్ ప్రాంతాన్ని ఆక్రమించు కుంటామని భారతసైనికులు బెదరిస్తున్నారు. ప్రజలను వారు భయపెడుతున్నారు. భారత దురాక్రమణ దాడులను ప్రతిఘటించ వలసిందిగా తమ పోలీసులకు, సైనికులకు ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది."

"ఈ వాస్తవాలన్నింటినీ పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం తెలియపరిచింది."

"పోలీస్ గ్రామజనాభా 500 లు. వీటిలోచాల కొద్ది కుటుంబాలు యుద్ధ విరమణ రేఖకు అవతలివైపు చాల దగ్గరలో ఉన్నాయి. 1949లో సంఘర్షణలు విరమించబడి నప్పటినుండి ఈ కుటుంబాలు పోలీస్ గ్రామంలో భాగంగానే వున్నాయి. గ్రామం మాత్రం యుద్ధ విరమణ రేఖకు ఈవల వైపునే ఉంది. ఈ గ్రామ ప్రజలు భూమి కొన్నను ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికే చెల్లించుకున్నారు. తక్కారీ అవ్వలను పరిపాలనా సౌకర్యాలను కూడ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్నుంచే పొందుతున్నారు.

చేనేత గుడ్డ ఎగుమతి విషయంలో అశ్రద్ధ

"1953 వ సం॥ లో చేనేత పరిశ్రమాభివృద్ధికి అ. భా. చే. బోర్డు నియామకం జరిగింది. ప్రతి సంవత్సరం కొన్ని కోట్లు దాని ద్వారా ఖర్చు చేస్తున్నారు. ఈ పదేళ్ళనుండి పలురకాల స్కీములు అమలుజరిగినవిగాని, విదేశీ ఎగుమతుల విషయంలోమాత్రం చెప్పుకోతగ్గ కృషి జరుగలేదు.

ఆంధ్రలో పొగాకు విపులకాక అవ్యాపారం సంక్షోభంతో పడినప్పుడు గుంటూరు జిల్లా సుండి ఒక వర్తకదళం కేంద్ర ఉపమంత్రి శ్రీ రమరామయ్యగారి ఆధ్వర్యాన రష్యావెళ్ళి ఒక క్రొత్త ప్రయత్నం చేశారు. అది ఫలించింది. ఇప్పుడొక నంద్రదాయ మార్కెట్టుగా స్థిరపడింది.

చెప్పుల ఎగుమతికోసం మార్కెట్లు వెదుకటానికి తూర్పుయూరప్ కమ్యూనిస్టు రాజ్యాలకు-రష్యాకు ప్రతినిధులను పంపాము గణనీయమైనమార్కెట్టును సంపాదించుకొన్నాము.

ఇండియన్ మిల్లు దిట్టలు, సంవదార ఇంజాన్నెన్నో నడుపులు ప్రపంచం మార్కెట్టులో ప్రవేశించినవి.

చేనేతలో విదేశ ఎగుమతుల ప్రయత్నం 1957 లో "ర్యాన్ స్కీమ్"తో ప్రారంభమైంది. ర్యాన్ అనే మద్రాస్ కో. ఆ. రిజిస్ట్రార్ కొందో, రంగూన్, కొలాలంపూరులలో మద్రాసు రాష్ట్ర సొసైటీ తరపున చేనేత డిపోల నియామకం స్కీము" ను తయారుచేసి అమలు జరిపినాడు. దాని ని ప్రస్తుతం బొంబాయిలోని చేనేత ఫ్యాబ్రిక్సు మార్కెటింగ్ సొసైటీవారు బదిలీ తీసుకొని అమలు జరుపుతున్నారు.

ఆ ఫాబ్రిక్సు సొసైటీ తనకుతానుగా కొద్దిపాటి ఎగుమతులు చేస్తున్నది.

"హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్‌లూమ్సు ఎక్సపోర్టు కార్పొరేషన్ మద్రాసు"అనేప్రభుత్వ సంస్థ ఇటీవల ఏర్పడింది. దానిద్వారా కూడా కొన్ని ఎగుమతులు జరుగుతున్నవి. ఎంతచేసినా నాలుగైదుకోట్ల రూపాయలకు మించి ఎగుమతులు జరుగటం లేదు. దీనికి ప్రధానమైన కారణం ప్రపంచంలో మార్కెటు లేక కాదు. వాటికి అనుకూలంగా మనం తయారు చేయలేకనూ కాదు. కేవలం తగినంత ప్రయత్నం జరుగకపోవడమే కారణం.

గతనెలలో కేంద్రమంత్రిశ్రీమనూభాయిషాకు మనరాష్ట్ర చేనేతసంఘం తరపున ఒక మెమోరాండం యిచ్చినసందర్భంలో ఆయనఒక రిమార్కు చేశారు. "విదేశ ఎగుమతుల విషయంలో చేనేత పరిశ్రమలోనివారే తగినంత శ్రద్ధచూపక పోవటంవల్ల ఆ విషయంలో కొంతవరకు ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసినాకూడ విఫలం అవుతున్నది." ఈరిమార్కు యథార్థమే.

ఇప్పుడైనా మేలుకొని ఈ రంగంలో పటుతరమైన కృషి జరుగవలసివుంది. ఇదివరకటికంటే ఇప్పుడే కృషిచేయడం కొంత సులభం.

శ్రీ పుత్సల సత్యనారాయణ

ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ ఉపాధ్యక్షులు.

కొన్ని కొత్త వనరులనేర్పడి సిద్ధంగా వున్నవి. (1) ఎగుమతి కార్పొరేషన్ సంస్థ, ఎక్స్‌పోర్టు రిస్కు ఇన్సూరెన్సు, ఎగుమతి రకాల సమాదారము; సమానాలను అవసరగల ప్రాంతీయ చేనేత సర్వీస్ సెంటర్సు "కోయంబత్తూరు, మద్రాస్, కలకత్తా, బొంబాయి, బెనారస్"లలో అమెరికా, బరోపా ఖండములలోని వివిధ దేశములకు చేనేత ఎగుమతి అవకాశములుగురించి విదేశీ నిపుణులిచ్చిన "క్రాల్ రిపోర్టు", సరుకులపట్ల మార్కెట్లో విశ్వాసం కలుగచేయటానికి హాండ్ లూమ్ టెక్స్‌మార్క్ సర్టిఫికెట్ స్కీం. ఎగుమతిచేసిన విలువనుబట్టి నూటికి 20 రూపాయలు ప్రభుత్వం ఈ నాముగా యిచ్చే స్కీము మొదలైనవి - క్రొత్త తనరులు కొన్ని ఏర్పడి సిద్ధముగా వున్నవి. వీటిని ఉపయోగించుకొని గట్టి ప్రయత్నం చేయడానికి స్టేట్ సొసైటీలు, కొన్ని పెద్ద సొసైటీలు, కొన్ని పెద్ద గ్రామ సొసైటీలు, మాస్టర్ వీవర్సు సంఘాలు, కొందరు పెద్ద మాస్టర్ వీవర్లు ముందుకు రావాలి.

దీనికి సంబంధించిన వివిధ విషయాలను తెలుసుకొని కొంతవరకు తామే ఎగుమతిచేసి లాభంపొందుతున్న వారాయవ్యక్తులు ఎందరో బ్రోకర్లులాంటి వాళ్లు బొంబాయి బజారులలో వున్నారు. ఈ రంగంలోవున్న మనం తగినంత కృషిచేయనప్పుడు కొద్దిపాటైనా ఈ వ్యాపారం అలాంటి బజారు బ్రోకర్ల చేతిలోనికి పోవటం సహజమే.

యూరపీయ దేశాలలో పర్నిషింగ్ (గృహాలంకరణ) ఇండస్ట్రీలకు, ఫ్యాషన్ ఇండస్ట్రీలకు మనచేనేత బట్టలకు చాలపెద్ద మార్కెట్ లభించే అవకాశం వున్నదని "క్రాల్ రిపోర్టు"లో చెప్పబడివుంది. అనేకకోట్ల గృహములలోను, హోటళ్ళలోను, తియేటర్సులోను, పాఠశాలలోను, ఆస్పత్రులలోను, దుకాణములలోను, రైళ్ళలోను, విమానాలలోను గృహాలంకరణ గుడ్డలు వందల కోట్ల గజాలు సాలీనా కావాలి. ఈ గుడ్డలు తయారు క్రొత్తక్రొత్త రకాలు మార్చుతూవుండాలి. ఇందులో చాల భాగం అలంకరణ ప్రధానమై వుండవలసినవి గనుక మిల్లు బట్టకన్నా చేనేత బట్టకు ఎక్కువ విలువనిస్తారు.

అయితే రంగుల సంపుటీకరణ, వివిధనేత పద్ధతులు బుటాలు, నగిషీ, ఏ దేశములోని అభిరుచులు ఏవో, ఎట్లు మారుతున్నవో వెళ్ళి తెలుసుకోవాలి. ఆ తెలుసుకొన్న దానిని ఇక్కడికి తెచ్చి ఉత్పత్తి విధానములలో మార్పులను చేయాలి. ఈ వ్యాపార జ్ఞానమును ప్రత్యేక కృషిచేసి సంపాదించిన నిపుణులు ముందు ముందు ఈ రంగంలో స్థిరపడిపోవాలి. మార్కెటింగ్ కార్యక్రమంలో ఇది ప్రధానాంశం. అంతే కాని ఏదో ఒక ఆర్డర్ సంపాదించటం, బంగీకట్టి పంపడం మాత్రమే మార్కెటింగ్ అని అనిపించుకోడు.

యూరపియన్ దేశాలలో గృహాలంకరణ బట్టల విషయంలోను, స్థానికపోటీఅంటూ దాదాపు వుండదు. ఇది ఒక అనుకూలమైన విషయం. అక్కడినుండి ఇక్కడికివచ్చి అన్ని రాష్ట్రములలోని చేమగ్గములనుచూచి తయారు చేసిన "క్రాల్ రిపోర్టు"లో మరొక అంశముంది. ఇక్కడి వరికరములలోగాని, ఉత్పత్తి పద్ధతులలో కాని పెద్ద మార్పులు అవసరం లేకుండా బహు కొద్ది మార్పులతో అనగా పరికరములలో అత్యల్పమైన మార్పులు, ఉపయోగించే నూలు, రంగులు,నాణ్యం వీటిలో ఒక ప్రమాణం, కొద్దిపాటి రిడిజైనింగ్ చేస్తే చాలు-అపారమైన విదేశీ మార్కెట్టును ఇందువల్ల సంపాదించవచ్చునని అందులో చెప్పబడింది.

"కూంబ్డ్" మరియు "మెర్సిరైజ్డ్" ప్రక్రియలో పడుగుపెట్టి "మోగ్" అనబడే మోదకిల్కా దట్టముగా, పేకసేసి దానిపై బుట్టెలు, డిజైనులు వగైరాలుతెస్తే వరుపు, రంగడగలేబులు, కర్టెన్‌లకు ఎంతో డిమాండ్ యలో తాను ఏకభవించ జాలనని శ్రీమేహతా అన్నారు.

స్వయం నిర్ణయాధికారం యొక్క భావాన్నే వక్రభాష్యంచేసి, అపఖ్యాతి మొర్పుటానికి పోర్చుగీసు ప్రయత్నిస్తున్నదని శ్రీ మేహతా అన్నారు.

పోర్చుగీసు దురదృష్టం కొద్దీ ఎన్నడూ ఆ దేశపాలకులు సంస్కరణలను గాని మార్పులనుగాని ప్రవేశపెట్టలేదు. అని ఆయన అన్నారు.

రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేటు రంగానికియతగదు

శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారి ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబరు 11

రాజమండ్రిలోని పేపరుమిల్లును ప్రభుత్వరంగంనుండి ప్రైవేటు రంగానికి దఖలు చేయడానికి నేడు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

(ప్రసంగం తొలిభాగాలను నిన్నయిచ్చాము.)

గవర్నరు ప్రసంగంపై నాల్గు రోజుల చర్చను ప్రారంభిస్తూ కేంద్రప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని శ్రీ సుందరయ్య తీవ్రంగా నిరసించారు. ఈ విధానం వల్ల ఆంధ్రదేశం వంటి వెనుకబడిన రాష్ట్రంలో కీలక పరిశ్రమల స్థాపనద్వారా ఆ వెనుకబడిన తనాన్ని అధిగమించడం గాని, రాష్ట్రంలో ఇదివరకే ఉన్న పరిశ్రమలను రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి చేయదలిస్తే ఆర్థిక సహాయంచేయడంగాని ఏమీ జరగడం లేదన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించి పోరాడాలనీ, కేంద్రానికి వ్యతిరేకంగాజరిగే ఈపోరాటంలో ప్రభుత్వపక్షం,ప్రతిపక్షంతో సహకరించాలనీ అన్నారు. రాజమండ్రి పేపరుమిల్లును సరిగా నడిపించాలని అయిదారు కోట్లు రూపాయలు అందులో పెట్టుబడి పెట్టాలనీ ప్రభుత్వం చెప్పేవాదన చాలా విచిత్రంగా ఉందనీ ఇటువంటి వాదనబలన అంతరకంతకు పైవేటు రంగానికా పరిశ్రమలను అప్పజెప్పడానికి దారితీస్తుందనీ ప్రభుత్వం చెప్పే సోషలిజం నిర్మాణానికి విరుద్ధంగా ఉందనీ అన్నారు.

ఒక పరిశ్రమలో ఆరుకోట్ల పెట్టుబడి పెట్టి కేవలం మందికి పని కల్పించడంకంటే పది పరిశ్రమలలో ఆ పెట్టుబడినే పెట్టి 80 వేల మందికి పని కల్పించడం మంచిది కాదా అని ప్రభుత్వం వాదన చేస్తూ సమస్యను తప్పుగా చిత్రిస్తూందని శ్రీ సుందరయ్య ఖండించారు. ఈ విధంగా చిత్రించడం అసలు సమస్యను పరిష్కరించడానికి తోడ్పడదనీ కేంద్రం మన రాష్ట్రంపట్ల చూపే వివక్షను విదుర్కొనడానికి ఉపకరించదనీ అన్నారు.

శ్రీ సుందరయ్య ఇంకా ఇలా అన్నారు:

నైవేలి ప్రాజెక్టుకు 200 కోట్లు యివ్వడానికి యిష్టపడిన కేంద్ర ప్రభుత్వం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఏమీ సహాయం చేయకుండా నిరాకరించడం మోరమన్నారు. వెనుకబడిన రాష్ట్రాలు మరింత వెనుకబడటానికి అక్కడ పెట్టుబడిసేకరణ ఏమాత్రం జరుగకుండా పోడానికిమాత్రమే కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానం దారితీస్తుంది. "మీరు ఒకపాలెగూడులో చిక్కుకుని ఉన్నారు. నన్నుకూడా అందులో తలదూర్చి, సమస్యలను పరిష్కరించమంటున్నారు. ఈ పాలెగూడులో మీతోకలిసి కాళ్ళుచేతులు బంధించుకొని కూచోడానికి మేము సిద్ధంగా లేము" అన్నారు.

శ్రీ సుందరయ్య తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

గ్రామీణ పేదలు, రైతులపై 1960-61లో రు 9.30 కోట్లు ఉండే పన్నులభారం 1963-64 బడ్జెట్ అంచనా నాటికి రు 19 కోట్లు అయింది. అంటే దాదాపు రెట్టింపు అయింది. అవసరమున్నవల్ల పన్నుల భారం రు 5 కోట్లు మాత్రమే పెరుగుతుందని ప్రభుత్వం చెప్పినమాట యదార్థంకాదని ఈ భారం దాదాపు రు 8కోట్లు హెచ్చిందనీ స్పష్టం. ఇంత స్వల్పవ్యవధిలో ఇంతఎక్కువ పన్ను హెచ్చించిన రాష్ట్రం మరొకటిలేదు.

రైతులవద్దనుండి పన్నులు విక్కువ వసూలుచేసినా వారి సమస్యలు అపరిష్కృతంగా అల్లాగే ఉన్నాయి. రైతుపరిస్థితి అధ్వాన్నంగా ఉండాలనే పేరుతో దరలను పెంచుతున్నారు. కాని హెచ్చుధరల మూస్థానములకు

(మిగతా 8 వ పేజీలో)

భారత సహకారంతో ఈజిప్టులో ఉక్కు కర్మాగారం

జెమషెడ్‌పూర్, నవంబరు 10

భారతదేశ సహకారంతో ఈజిప్టులో కడ మధ్యరకం ఉక్కుకర్మాగారాన్ని నెలకొల్పే విషయమై సంప్రదింపులు జరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇందు కవసరమయిన సాంకేతికనిపుణిని అందు కవసరమయిన శిక్షణను ఇవ్వడాని, తాత్కాలికపేని ఆంగీకరించినట్లు కూడా తెలిస్తున్నది.

ఆరబ్ రిపబ్లిక్‌లో మంచి ఇనుప నిధులున్నాయి. ఇందుకవసరమైన బొగ్గు పోలెండ్ నుండి దిగుమతి అవుతుంది.

మొదటి దశలో ఈ ఫ్యాక్టరీ 10 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయడానికి, తరువాత 20 లక్షల టన్నులకు విస్తరింపచేయడానికి వీలుగా నిర్మిస్తారు.

ఈ విషయమై తుదిసంప్రదింపులు జరపడానికి ఒక ఉన్నతాధికారి వచ్చే నెలలో కైరో వెళ్ళనున్నాడు.

బ్రిటిష్ పథకం పట్ల చెడీజగన్ విముఖత

జార్జిటౌన్, నవంబరు 11

తమ దేశం స్వతంత్ర మత్యో దేదీని నిర్ణయించుకుంటూ, దామాషా ఓటింగ్ పద్ధతిపై ఎన్నికలు జరగాలని ప్రతిపాదిస్తూ, వంసభాకార్యదర్శి డంకన్ శాండిస్ తయారుచేసిన పథకాన్ని తాము ఆమోదించ జాలమని బ్రిటిష్ గయానా ప్రధాని చెడీ జగన్ బ్రిటన్ ప్రధాని హరోల్డ్ విల్సన్‌కు తెలియజేశారు.

ప్రధానికి వ్రాసిన తన లేఖ ప్రతులను బ.రా.స, ప్రధాన కార్యదర్శి యుథాంట్‌కు, లేబర్ ప్రతిపక్ష నాయకుడు హెరాల్డ్ విల్సన్‌కు పంపారు.

పోర్చుగల్‌పై ఆంక్షలు విధించాలి

బరాసలో మేహతా ప్రసంగం

బరాసి, నవంబరు 11

ఆర్థిక ఆంక్షలు, ఒత్తిడులతో సహా అన్ని రకాల చర్యలను చేపట్టి వలస విధానాలను విడనాడేలా పోర్చుగల్‌ను లొంగదీయాలని బ. రా. స. దర్శకర్తృత్వ సంఘంలో ప్రసంగిస్తూ భారతప్రతినిధి శ్రీ ఆశోకమేహతా ఉద్ఘాటించారు.

ప్రధానకార్యదర్శి నివేదికలో పేర్కొన్నట్టు పోర్చుగీసు, ఆఫ్రికా దేశాలమధ్య సంబంధాలలు వలప్రదమయ్యే అవకాశం ఉందనే అభిప్రాయం కలదన్నారు,

వారి రిపోర్టు ననుసరించి అ. భా. చేనేత బోర్డు కొన్నిచర్యలు తీసుకొన్నది. పైనచెప్పిన 5 సర్వీస్ సెంటర్లలోను అట్టి సమూనాలు ప్రస్తుతం తయారవుతున్నవి. బెనారస్‌లో ఒక మాస్టర్ వీవరు విదేశీఎగుమతుల కోసం ఒక 40 మగ్గముల ప్రత్యేక కార్ఖానాను ఏర్పాటుచేసికొన్నాడు. అతనికి రాబోయే సంవత్సరానికి ఇప్పుడే ఆర్డర్సు వున్నాయట. ఉత్తరప్రదేశ్‌లో ఎట్టావాఅనేజిల్లా ప్రధాన కేంద్రంలోఒకటో-అ. సొసైటీ16నెంబరురంగుదుప్పట్లుగతసంవత్సరం 5 లక్షల రూపాయల సరుకును ఒక బజారు బ్రోకరుకు అమ్మగా అతడు ఎగుమతి చేసుకొని అందులో లాభమే గాక పైగా ప్రభుత్వం నుండి 20 శాతం ఈనాముగా పొందినాడు. విజయవాడలోని స్టేట్ సొసైటీ కొంతమంది ప్రైవేటు ఎగుమతిదారులకు సరుకు లిస్తున్నదే కాని తానుగా ఎగుమతి చేయడం లేదు. కాని ఎగుమతి కార్పొరేషన్ ఎప్పుడైనా ఈ స్టేట్ సొసైటివద్ద సరుకులుకొంటే ప్రభుత్వమిస్తున్న ఈనాము (కాష్ ఇన్‌సెంటివ్) ఈ సొసైటీకే యిచ్చివేస్తున్నది.

కాడీబోర్డువారు అమెరికాలోని రెండు కంపెనీలతో దీర్ఘకాలిక వర్తక కాంట్రాక్టు పొరటి చేసుకొన్నారు. 1963 అక్టోబరు నాటికి అరు లక్షల మీటర్ల గుడ్డ- అది ప్రతి సంవత్సరం పెరిగి 1967 నాటికి 25 లక్షల మీటర్ల గుడ్డ అ తర్వాత ఐదేళ్ళ వరకు మళ్ళీ తక్కువ మీటర్ల గుడ్డ ఎగుమతికి కాంట్రాక్టు చేసుకొనబడి యిప్పుడు అమలు జరుగుతున్నది.

-ఇదికాక కాడీనిల్కుమను 3 లక్షల మీటర్లు ఏ సంవత్సరం అయితేనేం 1967 నాటికి 12 లక్షల మీటర్లు ఎగుమతి కావాలని మరొక కాంట్రాక్టు జరిగింది. వులన్ బట్టలు మిల్లువి, చేనేతవి, కాడీవి నేటికి ఎగుమతులు జరుగుతూనే వున్నవి. అందరికన్నా ఎక్కువగా ఢాల కాలంగా రష్యాయే కొంటున్నది.

మూడు మాసముల క్రితం మాస్కోలో భారత ప్రభుత్వం, భారత వాణిజ్య సమాఖ్య ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శనంలో అనేక కోట్ల గజాల మిల్లుగుడ్డను భారత మిల్లు యజమానులు స్వయంగా వెళ్ళి ఆర్డర్లు తెచ్చుకొన్నారు.

కాని చేనేతగుడ్డలకు ప్రత్యేకముగా ఆర్డర్లు సంపాదించే కృషి తగినంతగా అక్కడ జరగలేదు. ఈ రంగంలో అనుభవంగలవారు మన వ్యూలు ఎవరూ వెళ్ళకుండా కాంటిల్సు మాత్రం పంపించారు. అక్కడ చేనేతగుడ్డలను గోదంలకు తగిలించి ప్రదర్శించటంకో వెళ్ళినవాడు సంతృప్తిపడ్డాడు. అక్కడఅనేక రాష్ట్రములున్నవి. అనేక జాతులున్న వి. అయా ప్రాంతాలు తిరిగి వారి వారి అభిరుచులకు తగినట్లు తయారు చేయగలమో అంటనానేనే అక్కడి వివిధ గుడ్డల దిగుమతి సంస్థలలో బాధ్యతగా మాట్లాడినవాడులేడు.

భారతదేశం దాదాపు ఒక వందదేశములతో వర్తక సంబంధాలు కలిగియున్నది. అందులో సుమారు 30 దేశములతో చేసుకొన్న ఒడంబడికలలో మన చేనేత బట్ట ఎగుమతులకు అవకాశం కల్పించబడివుంది. కాని, ఆ అవకాశం కాగితంమీద మాత్రమే నిలిచిపోయింది.

నేనీమధ్య ఢిల్లీ వెళ్ళినప్పుడు వర్తక ఒడంబడికలలో ఇట్టి అవకాశం కల్పించబడిన దేశాల రాయబార కార్యాలయాలకు కొన్నింటికి వెళ్ళాను. దీనినిగురించి వారితో ప్రస్తావించగా నేను ఇక్రమీమ్ పట్నం బ్లాక్ డెవలెప్‌మెంట్ ఆఫీసరును మందలించ వలసిందిగా ప్రదేశ ప్రభుత్వంహైద్రాబాద్‌కలెక్టరును ఆదేశించింది.

శ్రీ వి. పి. రామవాచారి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శాసనమండలిలో వ్రణాళికా, పంచాయతీరాజ్యశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు.

ఆ సభ్యుడే అడిగిన మరో ప్రశ్నకు వ్రణాళికామంత్రి సమాధానమిస్తూ, 13,973 గ్రామాల్లో డిపెన్సు చేయడ వ్యాంపులు పెల కొల్పబడ్డాయనీ, గ్రామ వాంటీరు దళాలు 14060 గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ వాలంటీరు దళాల్లో దాదాపు 1,24,178 మంది చేరారనీ తెలిపారు. (వి. వి.)

విద్యుత్ రేట్లు పెంపుదల

శాసనమండలిలో శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి సమర్థన

హైద్రాబాద్, నవంబరు 11

విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లను పెంచడానికిగల కారణాలను వివరించుతూ ఒక పత్రాన్ని నేడు ఇర్రిగేషన్, విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శాసనసమండలికి సమర్పించారు.

దేనికి 180 లక్షల రూపాయలు లోటు వస్తున్నదనీ. అందువల్లనే రేట్లను మార్పుచేయవలసి వచ్చిందని అందులో ఆయన ఉదహరించారు.

శ్రీ రాఘవాచారిగారి ప్రశ్నకు మంత్రి సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, కర్నూలుజిల్లాలోని మత్స్యంవారి చెరువును మరమ్మతు చేయడానికి 850000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని తెలిపారు. (వి. వి.)

'అన్నిరకాల అణ్వస్త్రపరీక్షలను సత్వరం నిషేధించాలి'

ఐ. రా. స. తీర్మానం

ఐ. రా. స, నవంబరు 11

మానవజాతికి అణు ధార్మికశక్తి తీవ్ర ప్రమాదాన్ని కలుగచేస్తున్న దృష్ట్యా అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షలను ఆపివేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెపుతూ ఐ రా స సర్వసభ్య సమావేశం నేడు తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని ప్రత్యేక రాజకీయ కమిటీ ప్రతిపాదించింది. చర్చ లేకుండానే దీనిని ఆమోదించారు.

నిరాయుధీకరణ ప్రతిపాదనలపై ఒక అంగీకార పరిష్కారాన్ని సాధించే లక్ష్యంతో సోవియట్ యూనియన్, అమెరికా ఉభయ దేశాలతోను సంప్రతింపులు జరిపేందుకై 46 చిన్న దేశాలు ఒక ఉప సంఘాన్ని నియమించినట్టువిశ్వసనీయవర్గాలనేడిక్కడ తెలియచేశాయి.

ఉపాధ్యాయునికి బి. డి. వో అన్యాయం

మందలించ వలసిందిగా హైద్రాబాద్ జిల్లా కలెక్టరుకు ప్రభుత్వ ఆదేశం

హైద్రాబాద్, నవంబరు 11

ఒక ఉపాధ్యాయునికి జరిగిన అన్యాయానికి

వారు ఒకటే సమాధానం చెప్పారు" మీ చేనేత బట్టను మేము తగినంతగా దిగుమతి చేసుకొనక పోవడంవల్ల ఒడంబడికలలోని అవకాశం కాగితంమీద మాత్రమే నిలబడిపోవటం నిజమే. కాని ఈ విషయంలో తీవ్రమైన ప్రయత్నం జరగడం మా వైపునుండికూడు.

రు 44 కోట్లు మేరకు ఆడిట్ అభ్యంతరాలు

1963 నివేదికను శాసనసభకు సమర్పిస్తూ ఆర్థికమంత్రి వెల్లడి

హైద్రాబాద్, నవంబరు 11

నేడు శాసనసభకు సమర్పించిన 1963 ఆడిట్ రిపోర్టులో 44 కోట్ల రూపాయల వ్యయానికి సంబంధించిన 93 వేల అభ్యంతరాలు వచ్చాయని వెల్లడైంది. ఈ రిపోర్టును ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమర్పించారు.

ఈ 44 కోట్ల రూపాయలలోను 4 కోట్ల 85 లక్షలు 1956-57 ముందు దశకు చెందినవి 9 కోట్ల 67 లక్షలు 1956-'57 నుండి 1958-'59 కు చెందినవి.

అంచనాలు మంజూరుకాని పనులకు అభ్యంతరాలు ఎక్కువ సంఖ్యలో వచ్చాయి. అంచనాలు మంజూరు అయినటువంటి పనుల విషయాలలో కూడా వివరమైనబిల్లులు, ఓచర్లు లేనందున స్థాంపులు వేయబడిన రసీదులు లేనందున తీవ్రమైన ఆక్షేపణలు వచ్చాయి.

సుందరయ్య

(3 వ పేజీ తరువాయి)

తగాదాలకు మాత్రమే లాభించింది. అంతేకాని 10 ఎకరాల లోపు వారికి పేదరైతాంగానికి ఏమీ లాభించలేదు.

వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, మన్నుగు అవసరాలకు గ్రామాల స్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు అఖిలపక్ష ప్రజాకమిటీలద్వారా సంచారి.

పల్లెటూళ్ళలో కంచదార మరీకొరతగాఉంది. శ్రీకాకుళం, విశాఖ జిల్లా మెట్టప్రాంతంలో నెల్లూరుజిల్లా పొదిలి కనిగిరిలో నల్లగొండజిల్లా ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయనీ ఇట్టిపరిస్థితుల్లో శిస్తుబకాయిలు, రుణాలు తనూలు చేయడం దారుణమన్నారు.

అదనపు శిస్తు అ దృష్ట్యా దిహందు కోటీనులు సంపారు కాని. దిహందు అంతా తనూలుకాదేదు!

ఇటువంటివాతావరణం రైతాంగాన్ని ఉత్సాహపరచదు. ప్రణాళికలను అమలుపరచడానికిగాని. ఉత్పత్తి పెంచడానికి రైతులు ఉత్సాహపడరు.

అందుచేత ఆదనపు భూమి శిస్తు పట్టాన్ని ఈ నెలాఖరులోగానే రద్దుచేయాలి.

వ్యవసాయ కార్మికులు

వ్యవసాయ కార్మికులకు కనీసం 1 రూపాయ కూలిరేటునుకూడా కనీసవేతనాల కమిటీ గ్యారంటీ చేయలేదు.

గరిష్టపరిమితిని మించి భూస్వాముల వద్ద నున్న అదనపుభూమిని భూమిలేనివారికి ఏమీ పంచలేదు. ప్రభుత్వ బంజరు భూములుకూడా భూమిలేనివారికి పంచలేదు పట్టాలు యివ్వలేదు.

పదిలక్షల ఎకరాల బంజరు పంచాము అంటా 7 లక్షల ఎకరాలు పంచాని అన్న ప్రభుత్వ ప్రకటన నిరాధారమైనది. వివిధ రూపాలలో అనేక లక్షల ఎకరాల భూమిని మినహాయించారు. మనదేశ రక్షణకు వెళ్ళిన సైనికుల కిన్వాలనే కారణంతో బంజరు భూములపంపకం ఆపుచేశారు. ఇది అన్యాయం.

బంజరు భూములలో 250 ఎకరాల విస్తీర్ణం కల్గిన వాటిని సహకార వ్యవసాయం పేరుతో మినహాయించారు. సహకార వ్యవసాయం ఎలా అమలు జరుగుతూంటే అసలు తెలుపుతున్నప్పుడు ఇటువంటి మినహాయింపులను ప్రభుత్వం ఏ విధంగా సమర్థించగలుగుతుంది? రాజకీయ బాధితుల కొత్త జాబితాలను తయారు చేయబోమని ఇదివరకు వాగ్దానం చేశారు. కాని 1963 లో కూడా కొత్త జాబితాలను తయారు చేసి గుంటూరు జిల్లాలో బంజరుభూములు ఇచ్చారు.

వేలాది రక్షించుకున్న సైనికులకు భూములు యివ్వవలసిందే. అయితే, భూస్వాములు ఆక్రమించుకున్న వేలాది ఎకరాల ప్రభుత్వ బంజర్లను స్వాధీనపరచుకొని వారికెందుకివ్వకూడదు? ప్రాజెక్టుల దగ్గర బంజర్లు ఎకరం 100-200 లకు పేదలకు ఇస్తామనీ, వాయిదాల పద్ధతిమీద వారు డబ్బు కట్టుకోవచ్చునని అన్నారు. కాని దానికూడా రద్దుచేశారు. తెలంగాణాలోగైరాన్ గట్టుభూముల విషయంలో కూడా అదే జరిగింది.

ప్రభుత్వం ఉచితమైన వేతనాన్ని కాని, పూర్తిసవని కాని గ్యారంటీ చేయడంలేదు. అందుచేత కనీసం బంజరు భూములనైనా పంతండి. సాగుచేసే వానికే పట్టా యివ్వండి.

జీవనవ్యయ సూచి

ప్రభుత్వం తయారుచేస్తున్న జీవన వ్యయ సూచి సంఖ్యలు ఎంతవరకు సరిగా ఉంటున్నాయి? బజారులో వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోతూంటే, జీవన వ్యయ సూచి యథాప్రకారంగానే ఉండడం విచిత్రం. ఎస్.జి.టి.లు కార్మికులు ఈనాటి కోరుతున్నది జీతాల పెంపుకాదు. అధికధరల ఎలవెన్సు పెంచాలని వారు కోరుతున్నారు. విజ్ఞప్తి నాలు పడిపోకుండా చూడాలని మాత్రమే కోరుతున్నారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ 8 వేల మంది కార్మికులను రిట్రెంచి చేయడానికి పూనుకొంది. భారత ప్రభుత్వం యిచ్చిన అవకాశాన్ని పురస్కరించుకొని వారు తమ లాభాలను ఎక్కువ లాభాలను ఎగుమతి చేయడానికి ఈ విధంగా చేస్తున్నారు. కార్మికులపై పనిభారాన్ని ఎక్కువ చేస్తున్నారు. ఐ. ఎల్. టి. డి. కనుక రిట్రెంచి మెంటును అపజేయక పోతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థను స్వాధీన పరచుకోవాలి.

కొత్తగూడెం బొగ్గు గనులలో కార్మికులకు పనిలేదనిచెప్పి, బొగ్గు విల్వపడిఉందనిచెప్పి పని నుండి తొలగించ యత్నిస్తున్నారు. ప్రభుత్వ మేనేజిమెంటు అసమర్థంగా నడుస్తూం దనడానికి ఇదొక ఉదాహరణ. ఉత్పత్తి ఎక్కువ చేయవలసిందిపోయి, ఎక్కువ ఉత్పత్తిచేస్తే పనుల నుండి తగ్గించడం అనమ్మదగదు నివర్నం కాకపోతే ఏమిటి?

బంగారం దొంగనిల్వలు

బంగారం దొంగనిల్వలను బైటికి లాగ దానికి తగు చర్యలు తీసుకోవాలి. ఈ బంగారం కంట్రోలు విధానం విఫలమైంది. లక్షలాది స్వర్ణకారులు నిరుద్యోగ అయ్యారు. లక్షు పరిశ్రమల చేరిట, గ్రామీణ పరిశ్రమలచేరిట లక్షిలు దుబారా చేయడంకంటే ఆ డబ్బును ఈ కుటుంబాలకు నిరుద్యోగ భృతిగా యివ్వడం మంచిది.

సాంఘిక సంక్షేమశాఖను తూస్వాములతో నిండిన జిల్లాపరిషత్తుల, పంచాయతీ సమితుల చేతులనుండి తీసుకొని ఆ పనిని ఉద్యోగులకు అప్పగించాలి. ఈ ఉద్యోగులు వీదో తప్పి తలతెత్తుతారన్న భ్రమలు మాకులేవు. వారి చేతుల్లో కొంత మెరుగుగా పనులు ఉండవచ్చు."

ప్రాథమిక విద్య అభివృద్ధి సంతృప్తికరంగా ఉందని గవర్నరు తన ప్రసంగంలో చెప్పిన విషయాన్నిగూడా శ్రీ సుందరయ్య నిమర్శించాడు. 1960 వరకు 8 వ తరగతివరకు ప్రాథమిక విద్య పూర్తిగాదని ఇటీవల జరిగిన అఖిల భారత సభలో తెలియజేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రస్తుత లేటాయింపులతో దీనినిసాధించగలదని ప్రశ్నించారు.

హంగరీ వాణిజ్య మంత్రి రాక

భారత - హంగరీ వాణిజ్య ఒప్పందంపై చర్చలకు

న్యూఢిల్లీ, నవంబరు 11

భారత-హంగరీ దేశాల మధ్య దీర్ఘకాల వాణిజ్య ఒప్పందంపై అంతిమ చర్చలకై హంగరీ విదేశ వాణిజ్య శాఖామంత్రి జెనో ఇస్త్వాన్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. ఈ ఒప్పందంపై నవంబరు 22 వ తేదీన సంతకాలు జరుగనున్నాయి.

ఇన్ ఛేషు విమానాశ్రయంలో భారత విదేశ వాణిజ్యశాఖ మంత్రి మనుభాయిషా, ఇతర ఉన్నతోద్యోగులు స్వాగతం ఇచ్చారు.

హంగరీ - భారత వాణిజ్య ప్రతినిధివర్గాల మధ్య అనేకరోజులుగా ఇక్కడ చర్చలుజరుగుతున్నాయి.

ఈ సంప్రతింపుల ఫలితంగా ఇప్పుడు ఇరు పక్షాలు 333 లక్షల మేరకు జరుగుతున్న భారత - హంగరీ వ్యాపారం 1966 చివరకు రెట్టింపుకాగలదని ఆశించబడుతున్నది.

బందిపోటు దొంగతనం

జబల్‌పూర్, నవంబరు 11

సాగర్ జిల్లాలో 15 మంది వర్తకులను ఒక బందిపోటు దొంగలముఠా అపహరించినట్లు అధికారులకు అందిన వర్తమానంబట్టి తెలుస్తూంది. మహాగర్ గ్రామంనుండి బుందాకు ఒక బస్‌లో వీరు వెడుతూండగా దారికాచి వీరిని అపహరించారు. వీరికోసం పోలీసు దళాలు సాగర్‌జిల్లాలో గాలిస్తున్నారు.

ఉరిశిక్ష పడిన వ్యక్తి నేత్ర దానం

రాజకోట, నవంబరు 11

కొండేళ్ళక్రితం రాజకోటలో తన యజమాని భార్యను హత్యచేసిన నేరానికి ఉరిశిక్ష విధించబడిన 40 ఏళ్ళ వ్యక్తి తన ఉరితీతముందు నేను తన నేత్రాలను దానంచేశాను. రాజకోట సెంట్రల్‌జైలు అధికారికు హంతకుడు తన నేత్రాల దానం చేయనుద్దేశించాడు. కాని అవి ఆమెకు అనుకూలంగా లేవు. నేను ఈ నేత్రాలను తీసి భద్రపరిచాడు. నేత్రాలను తీసి భద్రపరచడానికి అవకాశం కల్గించే ఔదార్యం రాష్ట్ర చట్టాన్ని గుజరాత్‌కు కూడా వర్తింపజేయడంతో ఈ మైదీ నేత్రదానాన్ని ప్రభుత్వం స్వీకరించ నిశ్చయించినట్లు ఒక ప్రకటనచేసింది.

పాక్ - జపాన్ విమాన యాన సంప్రతింపుల విఫలత

రాజకీయమైన చిక్కులున్నవని జపాన్

కరాచి, నవంబరు 11

చైనా ప్రజాధిపత్యానికి గుండా రాకపోకలు జరిపే పాక్ విమానాలను తమ భూభాగంపై దిగడానికి అనుమతించ జాలమని జపాన్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు నేడు తెలియజేసింది.

ఈ విధంగా అనుమతించడంలో కొన్ని "రాజకీయమైన చిక్కులు" వున్నాయని జపాన్ ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన అధికార రీత్యా ఈరోజే టోక్యోలో విడుదలయింది.

పాకిస్తాన్ జాతీయ విమాన సర్వీసుకు షాంఘాయ్ కాంటన్ ద్వారా టోక్యో వరకు నడిపేటందుకు పురయప్రభుత్వాల మధ్యజరిగిన సంప్రతింపులు విఫలమైనాయని యీ రోజు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

తమ విమాన మార్గాన్ని, అచ్చంగా అర్థిక వాణిజ్య ప్రయోజనాలకోసం మాత్రమే యేర్పాటు చేసుకో గోరుతున్నామని పాకిస్తాన్ పక్షంవారు జపాన్ ప్రభుత్వానికి పదేపదేనొక్కి చెప్పారంటున్నారు.

ఈ సంప్రతింపులు నవంబర్ 4 వ తేదీ నుంచి 9 వ తేదీవరకు జరిగాయి.

ఈ విమానమార్గం యేర్పాటు సాంకేతిక దృష్ట్యా "సాధ్యమైనదేన"ని, జపాన్ పక్షం వారు మైత్రీ పూర్వకంగా ఆమోదించారని యీ ప్రకటనలో వుంది.

పాకిస్తాన్- చైనా దేశాల మధ్య విమాన యానాన్ని యేర్పాటు చేసుకుంటూ అగ్నుపర్వతంలో ఒక ఒప్పందం కుదిరింది.

పాక్ చైనాదేశాల మధ్య విమానయాన ఒప్పందం "స్వేచ్ఛా రాజ్యాల సంఘీభావానికి పెద్ద విఘాతం" అంటూ అమెరికా విదేశాంగ శాఖ అందుకు ఆక్షేపణ తెలిపింది.

అయినా పాకిస్తాన్, యీఒప్పందం కేవలం అర్థిక వాణిజ్యాది విషయాలకు మాత్రమే పరిమితమనీ. బ్రిటన్‌తో సహా యితర అనేక దేశాలు యీ ఒప్పందం అవసరమని భావిస్తున్నవనీ సమాధాన మిచ్చింది.

నిరాయుధీకరణ సమస్యపై ఐరాసలో సమాలోచనలు

ఐరాస, నవంబరు 11

సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణకై 17 దేశాల నిరాయుధీకరణ ఉపసంఘం జెనీవాలో సంప్రతింపులనుతిరిగి ప్రారంభించాలనికోరుతూ 39 దేశాల ప్రతినిధులు సర్వప్రతినిధి సభనిడుపు పెట్టిన తీర్మానానికి సోవియట్ కొన్ని సవరణలు సూచించింది. మొదట ప్రతిపాదించిన 39 దేశాలుకాక మరొక ఏడు దేశాలుకూడా తీర్మాన ప్రతిపాదకులుఉండడానికిఅంగీకారం తెలిపాయి.

అంగారక, శుక్రగ్రహయాత్రకు సోవియట్ సన్నాహాలు

శాస్త్రీయ విజ్ఞాన సంస్థలు ఏర్పాటుచేసిన సభలో ఆండ్రియెవ్, నికొలయెవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 11

అంగారక, శుక్ర గ్రహాలు భూమికి అతి చేరువగా ఉండే గ్రహాలనీ, ఈ గ్రహాలకు పోవడానికి కనీసం 7 నెలలు, రావడానికి 7 నెలలు పడుతుందనీ, ఆ గ్రహాలలో కనీసం ఒక సంవత్సరం ఉండి పరిశోధనలు చేయడానికి సరిపోయేటంత ఆహారాన్ని తీసుకొని ఆ గ్రహాలకిపోవడానికి అనువైన సమంతరికనౌకలను నిర్మించే సన్నాహంలోసోవియట్‌శాస్త్రజ్ఞులు ఉన్నారనీ రోదసీయాత్రికుడు ఆండ్రియెవ్ నికొలయెవ్ నే దిక్కడ తెలియజేశారు. 13 శాస్త్రీయ విజ్ఞాన సంస్థల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సన్మాన సభలో నికొలయెవ్ పై విధంగా తెలిపారు.

సోవియట్ శాస్త్రవేత్తలకు భారత శాస్త్రవేత్తల అభినందన

విజ్ఞానశాస్త్ర, పారిశ్రామిక, పరిశోధనాసంస్థ అధిపతి డాక్టర్ హుస్సేన్ జహీర్, సోవియట్ రోదసీ యాత్రికులకు స్వాగతమిస్తూ, మానవ చరిత్రలో మాతనాధ్యాయాన్ని ప్రారంభించిన, రోదసీయాత్రలను సాధ్యమొనర్చిన మహత్తర పరిశోధనలను, కృషిని, నిర్మాణ దక్షతనూ భారత శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ పూర్తిగా గుర్తిస్తున్నారని అన్నారు.

"రోదసీ పరిశోధనల్లో దానితో పోల్చదగిన కృషి భారతదేశంలో ఏమీ జరగలేదు. కాని, నానాటికి విస్తృతమవుతున్న రోదసీ విజ్ఞాన శాస్త్రానికి మేమూ, మా వనరుల మేరకు కొంత దోహదం కూర్చామ"ని ఆయన అన్నారు.

"విజ్ఞానశాస్త్ర అభివృద్ధికి, తద్వారా మానవ జాతి శ్రేయస్సుకూ, శాంతికీ మహత్తరమయిన సేవ చేస్తున్న ఇరు సోవియట్ శాస్త్రవేత్తలకూ, సాంకేతిక నిపుణులకూ భారత శాస్త్రవేత్తల అభినందనలనూ. ప్రశంసలనూ అందజేయవలసిందే"గా ఆయన సోవియట్ రోదసీ యాత్రికులను కోరారు.

నిన్న తాము భారతదేశం చేరనది మొదలుగా తమపట్ల కనబడుతున్న ఆప్యాయతకు వాలెంటినా టెరిష్కోవా మరొకసారి కృతజ్ఞత తెలిపారు. భారతీయ విజ్ఞానశాస్త్రవేత్తలను కలుసుకోవడం తమకు మరింత ఆనందకరంగా ఉందనికూడా ఆమె అన్నారు. "విజ్ఞానశాస్త్రరంగంలో మేము బంధువులము" అని అన్నారు.

సోవియట్ రోదసీ యాత్రికులకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, నవంబరు 11

సోవియట్ అంతరిక్ష యాత్రికులు శ్రీమతి వాలెంటినా టెరిష్కోవా, ఆమెభర్త ఆండ్రియెవ్ నికొలయేవ్, వారిరి బైకోవస్కీ దంపతుల గౌరవార్థం ప్రధాని నెహ్రూ నేడిక్కడ విందు చేశారు.

విందులో భారత దేశంలో సోవియట్ రాయబారి ఐ. ఎ. బెనిడిక్టోవ్, మరి అనేకమంది భారతీయ శాస్త్రవేత్తలు, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీ రామచంద్రన్ శ్రీ మతి రేణువక్రవర్తి, శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ పాల్గొన్నారు.

రాష్ట్రపతితో భేటీ

రోదసీ యాత్రికులు యీ రోజు రాష్ట్రపతి రాధాకృష్ణను సందర్శించి, ఆయనతో కలిసి తేనీరు సేవించారు.

వారు రాష్ట్రపతికి తమ భార్యా చిత్రాలున్న అంతరిక్ష నౌకల సమూనాలను బహూకరించారు.

రాష్ట్రపతితో సంభాషించినఅనంతరం వారు స్థానిక లౌకిక శాస్త్ర పరిశోధనాలను సందర్శించారు.

సాయంత్రం కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ చేసిన విందుకు హాజరై, ఆ సందర్భంలో యేర్పాటయిన వైజ్ఞానికప్రదర్శనలనుచూచారు.

చౌఎన్‌లైకైరో వెళ్లడం గురించి నిర్ణయమేమీకాలేదట

పెకింగ్, నవంబరు 11

బర్మా అరబ్బు రిపబ్లిక్‌కు చైనా ప్రధాని చౌ ఎన్ లై వెళ్ళడంగురించి బచ్చితమైన నిర్ణయం ఏమీ జరగలేదని పెకింగ్‌లోని అభిజ్ఞ వర్గాలవారు తెలిపారు. ఇటీవల పెకింగ్‌వచ్చిన బర్మా అరబ్బు రిపబ్లిక్ విద్యావేత్తల ప్రతినిధి వర్గంతో చౌ ఎన్ లై సంభాషణల సందర్భంలో ఈ పర్యటన విషయం ప్రస్తావనకు వచ్చిందనీ, అందులో ఏమీ తేలలేదనీ వీరు తెలుపుతున్నారు.

వచ్చే నెలలో చౌ ఎన్-లై కైరో వస్తున్నారని బర్మా అరబ్ రిపబ్లిక్ అధికార పత్రిక 'అల్ అహ్రామ్' నిన్న నొక్కి వార్తను ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసినదే. ఈ వార్తను తమ దృష్టికితేగా ఈ అభిజ్ఞ వర్గాల వారు ఈ విషయం తెలిపారు.

చౌ-ఎన్ లై కైరోకు వెళ్ళడంగురించి తమకేమీ తెలియదని చైనా విదేశాంగ శాఖ వారు తెలిపారు.

ఇంఫాల్ సమీపంలోని కాసం గ్రామంలో భూమి తగాదాలో ఇద్దరు చనిపోయారు పదిమంది గాయపడ్డారు.

యన్. జి. ఓల కోర్కెల పట్ల ప్రభుత్వ వైఖరి

హైదరాబాద్, నవంబరు 12

యన్. జి. ఓల కోర్కెల విషయమై నిన్న శాసనసభలో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పుతూ, జీవితావసర సరకులను అదుపులో పెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

(ఈ వార్త అందినంతవరకు నిన్న ఇచ్చాం-సం.)

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారడిగిన ఒక ఉప ప్రశ్నకు సమాధానంగా అర్థికమంత్రి 1962-63 సంవత్సరంలో ప్రభుత్వ ఆదాయంలో ఉద్యోగస్థుల జీతాల నిమిత్తం 31.84 శాతం, పింఛనులపై 1.94 శాతం, ప్రయాణ అలవెన్సులు దినసరి అలవెన్సులక్రింద 3.16 శాతం, వివిధ వాడకం వస్తువుల ఖరీదు చేసేటందుకు, మరామత్తులకు, ప్రభుత్వ వాహనాలకు పెట్రోలు మొదలయిన వాటి క్రింద 0.52 శాతం ఖర్చవుతోందని అర్థికమంత్రి తెలియజేశారు.

10 శాతం పొదుపు సాకుతో 5-6 సంవత్సరాల కాలం వుద్యోగంలో వున్నవారిని సైతం వూడ తెరుకుతున్నారని, రిట్రెంచి చేయబడిన వారి స్థానాల్లో కొత్తవారిని, పై తరగతి వుద్యోగులను అట్టిపెట్టున్నారని ఇందిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

అర్థిక మంత్రి యిందుకు సమాధానమిస్తూ, 5-6 సంవత్సరాల కాలం పర్మనెంటు వుద్యోగంలో వున్నవారిని తొలగించడం అసాధ్యమన్నారు.

మరో సభ్యుని ప్రశ్నకు సమాధానంగా వాహనాలు మొదలయినవాటిపై ఖర్చు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

శ్రీ సర్వదేవయ్య (కమ్యూనిస్టు) ప్రభుత్వంవారే కొన్ని జీపుకార్లు మరమ్మత్తుకోసం, అసలు వాహనాల ఖరీదుకంటే హెచ్చు మొత్తాలు వ్యయం చేయబడుతున్న విషయం నిజం కాదా?

అర్థిక మంత్రి యీ విషయం నిజమేనని అంగీకరించారు. ప్రాంతాల వారీగా వర్క్‌షాపుల నేర్పాటు చేసి, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలనుండి వాహనాలను రప్పించుతున్నందువల్ల అధిక వ్యయం జరుగుతున్నదని, ఆ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు.

ధరల సమస్య

యన్. జి. ఓలు మొదలయిన వారి చేతనాలను పెంచడానికి ధనాభావం అడ్డంకిగా వుందని మంత్రి చెప్పిన విషయాన్ని ప్రస్తావించి శ్రీవెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టవచ్చుగదా అని సూచించారు.

అర్థికమంత్రి రాష్ట్ర ప్రభుత్వమూ కేంద్ర ప్రభుత్వమూ గూడా యిందుకోసం కృషిచేస్తున్నవి, ధరలను స్థిరీకరించ ప్రయత్నిస్తున్నాం.

ప్రభుత్వ మోటారు వాహనాలకు విడిభాగాలను కొనే సందర్భంలో చాలా హెచ్చు మొత్తాలు చెల్లిస్తున్న విషయాన్ని శ్రీ కె. విఠల్‌రెడ్డి (క. ప్ర. స.) ప్రస్తావించారు.

ఈవిధంగా జరిగిన సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ, ప్రాంతీయ వర్క్‌షాపుల యేర్పాటు ద్వారా యీ దుబారాను అరికట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ మంత్రి చెప్పారు.

యన్.జి.ఓ.ల యితర కోర్కెలు

శ్రీ ఎ. సర్వేశ్వర్రావు (కమ్యూనిస్టు) దబ్బుఖర్చులో నిమిత్తంలేని, యన్. జి. ఓల యితరకోర్కెలనైనా ప్రభుత్వం మన్నించవచ్చుగదా?

అర్థికమంత్రి: ఇందుకోసమే ఉద్యోగుల కాయింట్‌స్టాఫ్ కౌన్సిళ్ళు యేర్పరచబడుతున్నవి. వాటిద్వారా వుద్యోగుల కోర్కెలను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ పిల్లలమర్రి: చౌకధరల దుకాణాల నేర్పాటుచేసి, వాటిద్వారా, 1958 సంవత్సరం ధరలకు వివిధ వినిమయ వస్తువుల నమ్మించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

మంత్రి: చౌకధాన్యం దుకాణాలను, సరసమైనరేట్లకు వినిమయ వస్తువులను అమ్మే దుకాణాలను కార్మికుల కోసం వివిధ ప్రదేశాలలో యేర్పాటు చేస్తున్నది. ప్రభుత్వోద్యోగులకు యిలాంటి దుకాణాలను యేర్పాటుచేసి కొనేటందుకు సహకార సద్ధతులపై తోడ్పాటు నిస్తున్నది.

శ్రీ వావిలాల, ఈ విషయమై వివారణ కోసం నియమించిన దర్యాప్తు సంఘం నివేదిక ప్రభుత్వానికి చేరిందా?

మంత్రి: ఆ నివేదిక త్వరలో అందజేయబడుతుంది.

సభలు సమావేశాలు

ఈనెల 14 వ తేదీన పొన్నూరు సంస్కృత కళాశాలలో శ్రీ ప్రభాకర శ్రీకృష్ణశాస్త్రి రచించిన "దేవుడు - దేవాలయములు" అను గ్రంథకృతి సమర్పణ మహోత్సవం జరుగుతుంది.

• • •

సింగంపేట తాలూకా పాచిపెంటలో స్థానిక కవితాసమితి కార్యదర్శి శ్రీ పి. ఎస్. వాత్సల్య శత సమత్సోత్సవంతనెల 28 నజరుగుతుంది.

రాజశేఖరరెడ్డి

(1వ పేజీ తరువాయి).

పార్టీ సభ్యులను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఆదేశించింది.

జీవన వ్యయం పెరుగుదల గురించి సమావేశం చర్చించి పట్టణాల ప్రజలను ముఖ్యంగా కార్మిక వర్గాన్ని అధిక ధరలకు వ్యతిరేకంగా తీవ్రపోరాటాలు నడపడానికి సంఘటిత పరచాలని సమావేశం నిశ్చయించింది. జీవన వ్యయ సూచి సంఖ్యను సక్రమంగా రూపొందించాలనీ ధరల పెరుగుదలకు అనుగుణ్యంగా అధిక ధరల ఎలవెన్సు పెంచాలనీ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కోయతున్న కోర్కెలను బలపరచాలని సమావేశం నిర్ణయించింది."

అంతర్గత చర్చలు

సిద్ధాంత సమస్యలపైన జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల అంతరాలపైన, తదితర విషయాలపైన పార్టీలో విశేషాల పరిధంగా పార్టీ ఐక్యతగురించి ఏర్పడిన సమస్యలను సమావేశం దీర్ఘంగా చర్చించింది. అత్యధిక సంఖ్యాక ఆమోదంతో ఇందుపైఒకముఖ్య నిర్ణయాన్ని సమావేశంలో ఆమోదించింది. ఈ సమస్యలపై అధికృతమైన క్రమశిక్షణను, స్వేచ్ఛాయుతమైన చర్చలను జోడించి ముందుకుసాగాలని ఈ తీర్మానంలో నిర్ణయించారు. సిద్ధాంత సమస్యలపైన భిన్నదృక్పథాలను వక్తీకరించే డాక్యుమెంట్ల ప్రాతిపదికపై సంఘటితమైనపార్టీ ఆంతరంగిక చర్చలను కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. ఇటువంటి డాక్యుమెంట్లు తయారైన వెంటనే పార్టీలో వ్రాతిమూలకమైన భోరున సరుపడబడుతుంది.

ఈ తర్క సందర్భంలో ప్రతిపార్టీ సభ్యుడు తన అభిప్రాయాలను చెప్పడానికి స్వేచ్ఛవున్నప్పటికీ ప్రతి పార్టీ సభ్యుడూ 1957, 1960 మాస్కోసభల నిర్ణయాలకు, సిపిఐ పార్టీమహాసభల తీర్మానాలకు, జాతీయ సమితి తీర్మానాలకు కట్టుబడి ఉండాలి.

పార్టీ ఐక్యతను కాపాడుకోవడంలో చాలా మెలకువను పాటించడం అత్యంతావశ్యకమని తన తీర్మానంలో రాష్ట్రసమితి ప్రత్యేకంగా నొక్కిచెప్పింది. పార్టీ క్రమశిక్షణను, పార్టీ సభ్యులందరూ పెద్దవారైనా, చిన్నవారైనా అచ్చితంగా పార్టీ పద్ధతులను అమలు జరుపడం ఈనాడు ఏమాత్రం తక్కువ ప్రాధాన్యత కాదనీ, పార్టీలో ప్రస్తుత తీవ్రపరిస్థితి దృష్ట్యా వాటికి చాలా ఎక్కువ ప్రాధాన్యంకలదనీ సమావేశం ఉద్ఘాటించింది. అందుచేత సాధారణంగా తెలిసి ఉన్న, అంగీకృతమైన, పార్టీ నిర్మాణ సూత్రాలను రాష్ట్రసమితి పునరుద్ఘాటిస్తూ ఈ సూత్రాలకు పార్టీసభ్యులందరూ కట్టుబడి ఉండాలనీ, ఆదరణలో పెట్టాలని నిర్దేశించింది.

స్వేచ్ఛాయుతమైన పార్టీ అంతరంగిక చర్చలను తీవ్రమైన ప్రజా కార్యక్రమంతో జోడించడం ఒక్కటే పార్టీ ఐక్యతను కాపాడుకోడానికి, అచ్చితమైన పార్టీ క్రమశిక్షణను అమలు జరపడానికి, ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి మార్గమని సమావేశం వారు ఉద్ఘాటించారు.

నీపా ప్రాంతంలో రక్షణ మంత్రి పర్యటన

తేజ్‌పూర్, నవంబర్ 11

ప్రస్తుతం నీపా ప్రాంతంలోని అగ్ర భాగాలను సందర్శిస్తున్న రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ యీ రోజు లోహిత్ డివిజన్ కేంద్ర కార్యస్థానం వున్న తేజూ పట్టణానికి వచ్చారు.

గత అక్టోబర్ మాసంలో చైనా వారి దాడి ముమ్మరంగా సాగిన వివిధప్రాంతాలను ఆయన చూచారు. కారిబన్ రకపు రవాణా విమానంపై ఆయన లోహిత్ లోయ ప్రాంత మంతటినీ పరిశీలించారు.

శ్రీ చావన్ వెంట, ప్రీమానిక్ దళాధిపతి శ్రీ ఎ. ఎమ్. ఇంజనీర్‌కూడా వున్నారు.

అగ్రప్రాంతంలోని ఒకచోట ఆడవులు నరికివేయబడి ధ్వజోన్నిర్మాణం జరుగుతుందటాన్ని వారు చూచారు. ఈ ప్రదేశంలో కార్మికుల కొరతవల్ల, ఏనుగులతో పనిచేయిస్తున్నారు.

రక్షణమంత్రి తమ పరివార సమేతంగా ఈరోజు సాయంత్రంతేజ్‌పూర్ తిరిగివచ్చారు.

భారతదేశం తన వైమానిక రక్షణ బలాన్ని పెంపొందించుకుంటున్నదనీ, ముమ్మందు యీ బలగం దేశరక్షణలో ప్రధాన పాత్ర వహించగలదనీ శ్రీ చావన్ తేజ్‌పూర్‌లో సైనికుల ఒక సమావేశంలో చెప్పారు.

రైల్వే ఉద్యోగి బర్తరఫ్ నిలుపుదలచేస్తూ హైకోర్టు ఉత్తర్వు

మద్రాసు, నవంబరు 11

మూడవరం రైల్వేస్టేషన్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు శ్రీ వి. వి. రామానుజం పెట్టుకొన్న రిట్ పిటిషన్‌ను దాఖలు చేసుకోడానికి మద్రాసు హైకోర్టుడివిజన్ బెంచి అంగీకరించిందిఆయనను ఉద్యోగం నుండి తొలగించిన దక్షిణరైల్వే ఉత్తర్వును కొట్టివేశారు. 1958 మార్చి 26 వ తేదీన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మూవతరం స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది పాయింట్సు సరిగా ఇవ్వకపోవడం వలననే ఈ ప్రమాదం జరిగిందని, అందుకు అసిస్టెంటు స్టేషన్ మాస్టరు శ్రీ రామానుజంకూడా బాధ్యుడని డిసిప్లినరీ విచారణ జరిపి ఉద్యోగం నుండి తొలగించారు. అందుపై శ్రీ రామానుజం హైకోర్టులో రిట్ పిటిషన్ పెట్టుకుంటే న్యాయమూర్తి కొట్టివేశారు అందుపై శ్రీ రామానుజం ప్రస్తుతం అప్పీలు చేశారు ఈ అప్పీలును హైకోర్టు డివిజన్ బెంచి అంగీకరించింది.

సింహళంలో రైలూ, మోటారు బస్ ఢీకొన్న ఫలితంగా ఇద్దరు స్త్రీలు చనిపోయారు. మరో ముగ్గురు గాయపడ్డారు.

ఆఫీసుల్లో తెలుగు పారిభాషిక పదాలు

వాడుకను ఏర్పాట్లు జరిగాయని ముఖ్యమంత్రి

హైదరాబాద్, నవంబరు 11

కీ॥ శే॥ అప్పుడేవర కాశేశ్వరరావు అధ్య

రేడియో

గురువారం, నవంబరు 14
శక 1885 కార్తీక 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం. 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా, 7-15 చదరంగం; 7-30 నరకాసుర వధ (సంగీత రూపకం) రచన: తె. రామచంద్రరాజు; 8-00 అం. వా; 8-15 దేశభక్తి గేయాలు, 8-30 వేణువు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వింజమూరి లక్ష్మి: 1-30 చిల్డ్రన్ సంగీతం; 1.40 హిం. వా; 1-50 తె. వా; 2-00 బాల భారతం, 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. బిరే. 7-45 మ. రిరే; 8-30 ధీ. రిరే; 8-40 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-25 లలిత సంగీతం; 9-30 గుంటూప్రసాద మహుతి. (దీక్షితర్ కృతులతో కూర్చిన సంగీత రూపకం); 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 ఈ మాసపు పాట; 7-20 సంగీత శిక్షణ (హిందీ). 7-30 భక్తి సంగీతం; 7-45 వయోలిన్; 8 00 అం. వా; 8-15 వి. వలె. 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 శ్రీలత (వుర్దూ); 1-30 లలిత సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2 00 హై. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 జాతీయ పిల్లల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమము (తెలుగు, ఉర్దూ. హిందీ భాషలలో). 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 చహల్ పహల్ (ఉర్దు): 7-00 తె. వా; 7-15 మరాటీ శ్రోతలకు; 7-30 హై. బి. వలె; 7-45 మ. రిరే, 8-30 ధీ. రిరే; 8-40 విరామ సంగీతం; 8-45 పయాడ్‌ఖాన్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 ముత్తుస్వామి దీక్షితుల కృతులు; 10-00 ఖయాల్; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

88.42 మీ (3355 కిలోసై)
ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.

60.02 మీ (4990 కిలోసై)
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలో)
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-00 వీణ; 1-30 హై. ఎ. వలె; 2-00 కదంబం, 3-00 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)
సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా; 7.15 గ్రామస్థులకు; 7-30 శ్రీరంగ సమీక్ష; 7-40 విరామ సంగీతం; 7-45 హై. ఎ. వలె; 8-45 లలిత సంగీతం; 8-55 హై. ఎ. వలె; 9.15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9.25 విరామ సంగీతం; 9-30 వి. రిరే; 10.30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి-జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం. 6-40 అం. వా; 8-45 మంగళ గానం; 7.00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 వయోలిన్; 8.00 అం. వా; 8-15 సమాప్తి.

ప్రత్యేక ప్రసారము
10-00 నవమణిమాల (పిల్లల కార్యక్రమము); 11-30 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)
మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమము; 12-30 సమాప్తి.
1-00 కదంబం; 1-30 అం. వా; 1.40 గీతమంజరి; 1.50 తె. వా; 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)
సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా; 6-05 ప్రాంతీయ కెయిడిగర్; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 వయోలిన్; 7-00 తె. వా; 7-15 వేణువు, క్లారినెట్; 7-30 కె. ఆర్. లక్ష్మి; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 శ్రోతలు కోరిన పాటలు; 8 55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-30 సంగీతామృతం; 10-35 సమాప్తి - జనగణమన.

నిరాటంకమైన శక్తి నిచ్చునవి
కూపర్ ఏయిర్ డీసెల్ ఇంజనులు

మీ పొలంలో, బావిపైన పంపుకు ఏయిర్ డీసెల్ ఇంజన్ గంటల కొద్దీ నిరాటంకంగా పనిచేయుచు మీకు తక్కువ ఖర్చుతోనే తీర్థజాలు పుష్కలగా.

ఇతర సుగుణములు:
• దృఢమైనవి మరియు తక్కువ కక్షుకము.
• ఖర్చు చాలా మంచిది.
• నమ్మదగిన విడిభాగములు లభించును
• "కూపర్-ఆస్టిన్" సర్వీస్ పథకము రాయితీ ద్వారా తక్కువ లభించును
• వీటి నరకరాయేగాక ఇతర పథకములకు పనికొనగలవు.
• ఒక సంవత్సరం గ్యారంటీ.

కూపర్ ఇంజినీరింగ్ లిమిటెడ్
కలాపేట్, ఎస్.ఆర్.కె.వి. మద్రాస్.

COOPER GROUP

కూపర్ ఏయిర్ కూలిడ్ డీసెల్ ఇంజన్లు 1, 2, 3, 5, 7½, 10, 15, 20 మరియు 30 హెచ్.పి. 40 ఇంజన్లు 3 నుండి 40 హెచ్.పి. వరకు ఇక్కడ చిత్రములో అమర్చబడినవి

దీనిని కలిగి యున్నవారిని అడగండి

COOPER

ప్రపంచంలో నేటి ఘర్షణలకు మూలం

ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ వివరణ

న్యూయార్క్, నవంబరు 11

"ప్రాక్పశ్చిమ దేశాల మధ్య అత్యంత ప్రమాదకరమైన సిద్ధాంత విభేదాలలో ఏ ఒక పక్షమూ జయించదగిన ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ ఒక ప్రసంగంలో అన్నారు.

ప్రపంచమంతా ఒకటనుకు పెట్టుబడిదారీ ప్రపంచంగానో, కమ్యూనిస్టు ప్రపంచంగానో మారిపోతుందని తాను భావించడం లేదని యూథాంట్ అన్నారు. అమెరికా కమ్యూనిస్టు దేశంగా గాని, రష్యా పెట్టుబడిదారీ దేశంగా గాని మారబోదని ఆయన అన్నారు, ఐరాసలోని అమెరికా ఆఫీసియేషన్‌లో ప్రసంగించుతూ యూథాంట్ ఇంకా ఇలా అన్నారు:

ఉత్తర దక్షిణ విభేదాలు, ధనిక దరిద్ర జాతరహస్యాలు, ఉన్న దేశాలూ లేని దేశాలూ, వలస విధానానికి వ్యతిరేకంగా ప్రతి జాతికి సమాన హక్కులు కావాలనే ఆందోళన, మత ఘర్షణలు ఇవన్నీ ప్రపంచంలో సంఘర్షణకు కారణమన్నారు. అయితే, ఏటన్నిటికన్నా సిద్ధాంత విభేదం చాలా తీవ్రమైనదనీ, ఈ సమస్యలు వెన్నెంటనే పరిష్కారం కుదురుతుందని తాను భావించడం లేదనీ, ఓపికతో చర్చలద్వారానే గాని, బలప్రయోగంద్వారా ఈ సమస్యలు పరిష్కరించుటకు కూడదని అన్నారు.

యూథాంట్ ఇంకా ఇలా అన్నారు:

"అధునిక యుద్ధంలో జయించేది ఒక్కరే. అది పృథ్వీరాజు. అందుచేత వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే మార్గం."

జాతి వివక్షను చూపే దేశం ఒకే ఒకటి ఉన్న దన్నారు.

యుద్ధానంతర పరిస్థితి గురించి ప్రస్తావించుతూ యూథాంట్ ఇలా అన్నారు:

"చైనాలో కమ్యూనిజం జయం పొందటం చాలా ముఖ్యమైన మలుపు అన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో చైనా ప్రభావం చాలావుంది. ప్రపంచశాంతి, భద్రతలకు సంబంధించిన సమస్య చైనాను కాలప్యవధి చేసుండా తృణీకరించడం తెలివైనదనేనా? లేక సాధ్యమైనదనేనా అని నేను ప్రశ్నించుచున్నాను."

చెరకు ధర మణుగు రు. 2 లు

ఉత్తర ప్రదేశ్‌లో 42 మిల్లులకు అమలు

లక్నో, నవంబరు 11

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సూచనమేరకు కేంద్రప్రభుత్వం మరో ఎనిమిది చక్కెర ఫ్యాక్టరీలకు చెరకుధర మణుగు 2 రూపాయలను నిర్ణయిస్తూ ఆజ్ఞలు జారీచేసింది.

ఇతఃపూర్వమే ఉ. ప్ర. రాష్ట్రంలోని 34 ఫ్యాక్టరీలకు ఈ ధర నిర్ణయించబడింది.

జనసంఘం-పోలీస్‌లఘర్షణ

పంచదార కోటా హెచ్చింపుకు సత్యాగ్రహం

ఇందూర్, నవంబరు 11

కలెక్టరాఫీసు గుమ్మాన కర్ణంగా, అందులోని ఆఫీసులో పనిచేసేవారి రాకపోకలకాటంకంగా జనసంఘం కార్యకర్తలు పెట్టిన టేబిల్‌ను తొలగించడానికై అధికారులు ప్రయత్నించినప్పుడు జనసంఘ కార్యకర్తలూ, వేయిమందివరకూవున్న ప్రజలూ నేడు ఆటంకపరిచారు. పోలీసులు అశ్వకదళాన్ని రప్పించి జనాన్ని చెదరగొట్టారు. పన్నెండు మంది జనసంఘ వలంటీర్లను పోలీసులు కస్టడీలోనికి తీసుకొన్నారు. వారిలో ఆరుగురిని ప్రభుత్వోద్యోగులకు వారి కార్యనిర్వహణలో ఆటంకాలు కలిగించిన ఆరోపణపై అరెస్టు చేశారు. మిగిలిన ఆరుగురిమీదా అనధికార ప్రవేశ నేరం క్రింద కేసుపెడుతున్నారు. వారిలో ముగ్గురు స్త్రీలు.

గంధ్రగోళంలో పాల్గొన్నారన్న నేరంపై ఐదుగురు పౌరులను మొదట కస్టడీలోకి తీసుకొన్నా వారిని తర్వాత విడుదల చేశారు.

దీపావళికి నగరంలో వారందరకూ తలకు 1 కిలోగ్రాం చొప్పున పంచదార సప్లయి చేయాలనికోరుతూ, నవంబరు 9వ తేదీనుంచి ఇందూరు కలెక్టరాఫీసుపద్ద, ఆరుగురు జనసంఘ కార్యకర్తలు నిరశన వ్రతం చేస్తున్నారు. వారిలో యిద్దరు మహిళలు. ఈ నిరసన వ్రతులకు నాయకుడు శ్రీ రాజేంద్రధార్కర్. ఈ యిన మున్సిపల్ కౌన్సిలరు పట్టణ జనసంఘ కార్యదర్శిను.

తమ ఆందోళనను తీవ్రం చేయడానికై వీరు నిన్న కలెక్టరాఫీసుగుమ్మాన కర్ణంగా పెద్ద బల్లవేసి దానిమీద కూర్చున్నారు. అధికారులు హెచ్చరించినా తీయలేదు. పోలీసులు దానిని తొలగించబోతే అక్కడ చేరిన జనం ఆటంకపరిచారు. అంతట గుర్రపు పోలీసు బలాన్ని రప్పించి చెదరగొట్టారు.

తర్వాత జిల్లా కలెక్టరు ఒక ప్రకటన చేస్తూ ప్రజలు తమ కష్టాలను తీర్చుకొనడానికి ఆందోళన కార్యక్రమం చేపట్టటం దేశంలో అత్యవసరస్థితి వున్నకాలంలో మంచిదికాదని హితబోధ చేశారు. శాంతి, భద్రతలను కాపాడడంలో అధికారులకు తోడ్పడాలన్నారు.

అదనపు పంచదారకోటాకోసం సత్యాగ్రహప్రారంభిస్తామన్న పట్టణ సోషలిస్టుపార్టీ తాత్కాలికంగా తమ పోరాటం అభిప్రాయాన్ని వాయిదావేస్తున్నామని కలెక్టరుకు తెలిపారు.

జమ్మూలో ప్రజాపరిషత్, పోలీసుల ఘర్షణలు

91 మందికి గాయాలు

జమ్మూ, నవంబరు 11

ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు కొన్ని ప్రారంభించే సందర్భంలో కాశ్మీర్ ప్రధాని షంసుద్దీన్‌కు వ్యతిరేకంగా ప్రజాపరిషత్తు జరిపిన ప్రదర్శనల మీద పోలీసులు దాన్పు వాయువు ప్రయోగించడం, ప్రదర్శనలు దాడులు వారిని ఎదుర్కోవడం పలితంగా మొత్తం 91 మంది ఉభయ పక్షాల గాయపడ్డారనీ, వారిలో పోలీసులు 60 మంది అనీ, గాయపడిన వారిలో పోలీస్ ఐ. జి. ఒకరనీ అధికారులు చెబుతున్నారు.

ఒక పోలీసు ఆత్మరక్షణకై ఒక గోలీ పేల్చాడుగాని ఎవరికీ గాయాలు తగలలేదని చెప్పారు.

గాయపడిన వారిలో 15 మంది చికిత్సకై హాస్పిటలుకు పంపబడ్డారు.

పంజాబునుంచి వేయిమంది జనసంఘ కార్యకర్తలు వచ్చి ఈ ప్రదర్శనలలో ప్రజాపరిషత్తుకు సాయపడ్డారనీ, ప్రదర్శనలు ప్రభుత్వ కార్యాలయాలపై దాడిచేసి, దుకాణాలు దోచుకొని, రాళ్ళు విసరడం మొదలైన దౌర్జన్యకార్యలకు పూనుకొన్నారని ఒక ప్రభుత్వాధికారి ప్రకటించారు.

పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి చల్లబడలేదు. కతువా, ఉధమ్‌పూర్, హీరానగర్, నౌషేరా, రియాసీ, సాంబా నగరాలలోకూడ హర్తాళ్ జరిగినట్లు ప్రజాపరిషత్తువారు ప్రకటిస్తున్నారు.

కాశ్మీర్ మంత్రివర్గాన్ని రద్దుపరచి గవర్నరు పరిపాలనను నెలకొల్పాలనీ, భారత రాజ్యాంగ చట్టం, 370 అధికరణను రద్దుపరచాలనీ ప్రదర్శనలు డిమాండు చేస్తున్నారు.

దక్షిణ వియత్నాంలో సైన్యం వదలిపెట్టి పోతున్న సైనికులు

సైగాన్, నవంబరు 11

ఏప్రిల్ 17 వరకు తమ తమ పటాలాల్లో తిరిగి చేరని సైనికులకూ, సైన్యంలోనుండి పారిపోయినవారికీ. దక్షిణ వియత్నామ్ కొత్త ప్రభుత్వం నేడు క్షమాదానం ప్రకటించింది. ఏప్రిల్ 17 నాటికి ఈ పారిపోవడం సంఖ్య చాల పెరిగిందని పరిశీలకులు తెలుపుతున్నారు.

వలస విధానంపై ఐ. రా. స. కమిటీ

సర్వసభ్య సమావేశానికి నివేదిక సమర్పణ

ఐరాస, నవంబరు 11

ఆఫ్రికాలోను, తదితర ప్రాంతాలలోను వలస విధాన నిర్మూలన సంతృప్తికరంగా సాగటం లేదని వలసవిధానంపై ఐరాస కమిటీ ఒక నివేదికను నేడు సర్వసభ్య సమావేశానికి సమర్పించింది.

ముఖ్యంగా నైరుతి ఆఫ్రికాలోను, దక్షిణ రొడీషియాలోను పోర్చుగీసు పరిపాలనక్రింద ఉన్న భూభాగాలలో వీరవీర్ధ ప్రమాదకర పరిస్థితిపై ఈ కమిటీ తీవ్ర ఆందోళనను వ్యక్తపరచింది.

సర్వసభ్య సమావేశం, భద్రతాసంఘం, ప్రత్యేక కమిటీలు చేసిన తీర్మానాలను అమలుపరచ నిరాకరించటం, పరిస్థితిని మరింత అధ్వాన్నం చేసిందని ఆ కమిటీ భావించింది.

వలసదేశాలకు స్వాతంత్ర్యం యివ్వాలని 1960లో సర్వసభ్య సమావేశం ఆమోదించిన ప్రకటనను అమలుపరచే విషయమై పరిశీలించేందుకు అవసరం అయితే మార్పులు చేసేందుకు 1961లో 17మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పడింది.

3 కోట్ల 70 లక్షలు జనభాగల 26 భూభాగాలను ఇంతవరకు కమిటీ పరిశీలించింది.

ఈ నివేదికను సర్వసభ్యుల సమావేశం ఈనెల చివరభాగంలో చర్చిస్తుంది.

తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి లోటు

144 మెగావాట్లని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 12

తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతానికల్లా 144.2 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లోటుఆంధ్రప్రదేశ్‌కు ఉంటుందని శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానంగా విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రశ్నోత్తర సమయంలో చెప్పారు.

ఇప్పటికి అందుబాటులోవున్న విద్యుచ్ఛక్తి 140.2 మెగావాట్లని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికాకాలంలో రాష్ట్ర అవసరాల నిమిత్తం తగినంత లక్ష్యాలను ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

1963-'64 అంతానికల్లా 423 మెగావాట్లు
1964-'65 అంతానికల్లా 450 మెగావాట్లు
1965-'66 అంతానికల్లా 521 మెగావాట్లు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ, ప్రస్తుతం హైదరాబాద్‌నుండి కలకత్తాకు తరలనుండి మద్రాసుకు చేపలను ఎగుమతి చేస్తున్నారని అన్నారు.

ఇతర రాష్ట్రాలకు చేపలను ఇంకా ఎక్కువ ఎగుమతి చెయ్యటానికై రైళ్ళలో రిఫ్రిజిరేటర్లను పెట్టవలసి దిగా రైల్వే అధికారులను రాష్ట్ర ప్రభుత్వం కోరిందనీ మంత్రి అన్నారు.

చేపల ఎగుమతికై ప్రత్యేకంగా మద్రాసు నుండి కలకత్తాకు ఒక రిఫ్రిజిరేటర్ వానును తగిలించటానికి రైల్వేబోర్డు సమ్మతించిందని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

సోషలిజంపై గోపాలరెడ్డి ప్రసంగం

విజయవాడ, నవంబరు 11

ఆధునిక పరిస్థితుల కనుగుణంగా మన ఆలోచనలను మార్చుకోవాలనీ, ప్రజల మనోభావాలకనుగుణంగా యిచ్చినవారి అవసరాలనుతీర్చక పోతే ప్రజలు సహించరనీ, అందుకనే కాంగ్రెస్ "ప్రజాస్వామిక సోషలిజం" ప్రాతి పదికగా సమాజ నిర్మాణానికి పూనుకొన నిశ్చయించిందని, శ్రీ విజయవాడ గోపాలరెడ్డిగారు నేటి సాయంత్రం స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

సమావేశానికి క్లబ్ అధ్యక్షులు శ్రీ ఏ. జి. షాన్‌బాగ్ అధ్యక్షత వహించారు.

శ్రీ గోపాలరెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, సోషలిజం స్థాపించాలనేది యీ నాడు పిడుగుపాటుగా వచ్చింది కాదనీ, 1931 లో కరాచీ కాంగ్రెస్‌లోనే దీనికి బీజాలు పడ్డాయనీ, తరువాత ఆవడిలోనూ, యిదిమార్పు చెందుతూ వచ్చి యీనాటికి ప్రజాస్వామిక సోషలిజంగా రూపొందిందని అన్నారు.

భారతదేశం అరవ వివాహాన్ని చేపట్టి నప్పుడు అనేకమంది అనుమానాలు వెలిబుచ్చారనీ, కాని ఆవరణలో అవి సరియైనవని రుజువైందనీ, యీనాడు సూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా, ఆసియాదేశాలలోని అనేక రాజ్యాలు యీ విధానాన్ని అనుసరిస్తున్నాయని తెలియజేశారు.

నెహ్రూ 75 వ జన్మదిన సందర్భంలో "భారతదేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర" అనే విషయం గోష్ఠి జరపటం బాగుంటుందన్నారు.

సమాజఅవసరాలు తీర్చటానికి పాతవిధానాలు పనికిరావనీ, జమీందారీ విధానం, పెట్టుబడిదారీ విధానం యింకా కొనసాగటానికి ప్రజలు అంగీకరించరనీ. అయితే ప్రభుత్వరంగానికి, ప్రైవేటురంగానికి మధ్య పోటీతదనీ, లమపరిశ్రమలు, వ్యవసాయం వంటి వాటిలో ప్రైవేటు రంగానికి స్థేపు ఉటుందని తెలియజేశారు. ప్రజాస్వామిక సోషలిజం ఒక ప్రయోగాత్మకవర్గ అనీ, దీనిని గురించి అందరూ చర్చించి భారతదేశానికి అనుగుణమైన విధంగా దానిని మలచుకోవాలనీ చెప్పారు. అదునాతన ఆలోచనను అలవర్చుకోవాలన్నారు.

పంచదార కరువు ప్రభుత్వ సృష్టియే

ఆ విధానాన్ని సవరించుకోవాలని శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ చెరకుత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు తటస్థంగా ప్రకటిస్తున్నారు.

"పంచదార పుట్టత్తి, చెరకు ధరల విషయంలో ప్రభుత్వం చాలా అసందర్భంగా వ్యవహరించి ప్రస్తుత పంచదార కరువుకు కారణమయింది. మాజీ ఆహారశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మిల్లుయజమానుల కనుసన్నలలోనే పుండే విధానం అనుసరించారు. తనకు లోచిన విధంగా పంచదార పుట్టత్తీ, చెరకు ధర తగ్గించేరు. చెరకు పుట్టత్తి దాదులకు బోనస్సు ఇవ్వడం విషయం పట్టించుకోలేదు. ఆ పొరపాట్లను ప్రభుత్వం నేటికీ గుర్తించనేలేదు. పరిస్థితులను చక్కబెట్టాలని చేస్తున్న పనులు అరకొరగానే వున్నాయి. చెరకునకు కనీసధర నిర్ణయించడములో ఈ లోపం విస్పష్టంగా కనిపిస్తూంది. కనీసపు ధర మణుగు 1 కి రు. 1-08 న. పై. నిర్ణయించారు. వ్యవసాయపు ఖర్చులు బాగా పెరిగిపోవడంచేత నేడా ధర గిట్టదు. చెరకు పుట్టత్తి దాదులు మణుగుకి రు. 2 లు ధరు అడుగుతున్నారు. అది న్యాయమైన రేటే. దీనికి వెంటనే అంగీకరించకపోతే రైతులు ఫ్యాక్టరీలకు చెరకు అందచెయ్యరు. అల్లా చెయ్యడం తప్పనిసరి అవుతుంది.

మనరాష్ట్రంలో సామర్లకోట, పిఠాపురం లలోవున్న చెరకు పుట్టత్తిదారుల సంఘాలిప్పటికే ఈ విధంగా నిర్ణయం తీసుకొన్నాయి. ఇతర రాష్ట్రాలలోకూడ చెరకు రైతులు సమ్మె ప్రారంభించారన్న వార్తలు వినవస్తున్నాయి.

పరిస్థితులు మరింత విషమించక ముందే చెరకు కనీసపు ధరను మణుగు రెండు రూపాయలకు పెంచాలనీ, బకాయి పడివున్న నాలుగేళ్ళ బోనసును వెంటనే రైతులకు చెల్లింపచెయ్యాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చెరకు రైతులు న్యాయమైన తమ కోరిక మీద ఐక్యంగా ఆందోళన కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజధానిలో టీచర్లకు బస్ రేట్లు తగ్గింపు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబరు 11

హైదరాబాద్‌నగరంలో పనిచెస్తున్న టీచర్లకు బస్‌లలో తగ్గింపు రేట్ల సౌకర్యం కల్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమిష్టి సంప్రతింపుల సంఘం సిఫారసు చేశిందనీ, ఈ సిఫారసును ప్రభుత్వంపరిశీలిస్తూందనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసన సభలో శ్రీ రాజమల్లు అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ అన్నారు.

పుట్టురుపు చికిత్సా కేంద్రాలు

రాష్ట్రంలో అయిదు పుట్టకురుపు చికిత్సా కేంద్రాలు ఉన్నాయనీ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ శివరామ ప్రసాద్, మరో ప్రశ్నకు సమాధానం యిచ్చారు. ఈ కేంద్రాలలో 1961-62 లో 9,732 మంది చికిత్సపొందారని అన్నారు. 21 మంది డాక్టర్లు రేడియోలజీ శాఖలో ఉన్నారనీ మిగిలిన శాఖలలో 23 మంది డాక్టర్లు ఉన్నారనీ అన్నారు.

శ్రీ వావిలాల అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానం యిస్తూ క్షయనివారణకు కొన్ని మందులు పనిచేస్తాయేమో వాటి చూస్తున్నారనీ, ఏలితాలు తెలియడానికి మరి కొంత కాలంపట్టుతుందనీ అన్నారు.

శ్రీ అయ్యపురెడ్డి, ప్రశ్నకు సమాధానం యిస్తూ రాష్ట్రంలోని ఆకులలో వనమూలికల కోసం సర్వే ఏమీ జరుపలేదని అన్నారు.

పుట్టు కురుపు నివారణ కేంద్రాలలో ఒక్కొక్కానాడ మినహా మిగిలిన అన్నిచోట్ల ఆధునిక చికిత్సాపరికరా లున్నాయని అన్నారు.

ఢిల్లీకి అమెరికా సైన్యాధిపతి రాక

న్యూఢిల్లీ, నవంబరు 11

అమెరికా సైన్యాధిపతి జనరల్ ఆడమ్స్ నేరిక్కడికి పాకిస్తాన్‌నుండి విమానంలో వచ్చారు, ఆయన యిక్కడ రెండురోజులపాటు వుంటారు.

పాలం విమానాశ్రయంలో ఆయనకు లెఫ్టినెంట్ జనరల్ మోతీసాగర్, ఇతర భారతీయ సైనికాధికారులు, అమెరికా రాయబార కార్యాలయంలోని సీనియర్ ఆఫీసర్లు స్వాగతం యిచ్చారు.

పశ్చిమ ఆసియా, దక్షిణ ఆసియా, సహారాకు దక్షిణానవున్న ఆఫ్రికాలోవున్న అమెరికా సైన్యాలకు సైన్యాధిపతిగా నూతనంగా నియమించబడిన జనరల్ ఆడమ్స్ భారత దేశంలో వున్న అమెరికా అధికారులతో సంప్రతింపులు జరుపుతారు.

గత వారంలోనే ఈయనకు ఈ నూతన పదవిని అధ్యక్షుడు కెన్నెడీ యిచ్చారు.

జనరల్ ఆడమ్స్ భారత రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయాన్ని రేపు సందర్శించుతారు. జనరల్ చౌధురి, ఎయిర్‌మార్షల్ ఇ. జనీచును కూడా కలుసుకొంటారు.

అల్లూరి, సుబ్బుతాతరాజు గార్ల మృతికి శాసన మండలి సంతాపం

హైదరాబాద్, నవంబరు 11

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ భూపతిరాజు సుబ్బుతాతరాజుగార్ల మృతికి సంతాపాన్ని వెల్లడించుతూ నేడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి తీర్మానాలను చేసింది.

సమావేశానికి శ్రీ మాదపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించుతూ వారిద్దరూ దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవను కొనియాడారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ ఐ. సదాశివన్ (కమ్యూ), శ్రీ ఎరకరామనాయుడు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీమతి డి. లక్ష్మీదాయమ్మ, శ్రీ టి. వీరభద్రరావు, శ్రీ డి. వి. సుబ్బారావు గార్లు మాట్లాడుతూ వారిద్దరి మరణానికి సంతాపాన్ని వెల్లడించారు. (వి. వి.)

పట్టుకోవలన్నారు.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌గారు శ్రీ దామోదరయ్య అండ్ సన్సు తరఫున సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపటానికి క్లబ్‌కు పెయ్యిన్నూట పదహారు రూపాయలు శ్రీ గోపాలరెడ్డి ద్వారా అందజేశారు.

క్లబ్ తరఫున, సేవానికేతన్‌కు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమికి విరాళాలు యిచ్చారు.

కౌలుత శ్రీ షాన్‌బాగ్ లోటరీ పాంచేషన్ నిర్వోర్యవాన్నిగురించి వివరించారు. శ్రీ కె. వెంకటేశ్వరన్ వందన సమర్పణ చేశారు. (వి. వి.)

బ్రూనెలో ఒక స్త్రీతో ఎనో 5 గురు చైనా వారిని పోలీసులు అరెస్టుచేశారు.

* * *

రూర్కెలా ఫ్యాక్టరీలో పారిశ్రామిక అశాంతి పరిస్థితి గురించి ప్రజా సోషలిస్టు నాయకులు శ్రీ ద్వివేది యీరోజు కేంద్ర హోంమంత్రితో మాట్లాడారు.

చైనాకు వాణిజ్యం వార్త అసత్యం

విదేశాంగ శాఖోద్యోగి నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబరు 11

ఈశాన్య సరిహద్దుప్రాంతంలో మాక్‌మోహన్‌రేఖవరకూ తన సైన్యాలను పంపించే వుద్దేశం తనకులేదని భారత ప్రభుత్వం సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోద్వారా చైనాకు హామీ యిచ్చిందంటూ పత్రికలలో వచ్చిన వార్త కేవలం అబద్ధమనీ, అటువంటి వార్త ఎవరిద్వారా ఎవరికీ సంపర్కం జరగలేదనీ భారత విదేశాంగశాఖ ప్రయోగి ఒకరు ప్రకటించారు.

కొలంబో ప్రతిపాదనల ప్రకారం ఏయే దేశాలకు స్వాధికారులవున్న ఏ ప్రాంతానికైనా వెళ్ళడానికి చైనా - ఇండియాలకు రెండింటికీ హక్కువున్నదనీ, అయితే భారత సేనల్ని ఎక్కడివరకూ పంపాలి, ఎక్కడుమోహరించాలన్న విషయం సైన్యాధికారులు ప్యూహదృష్ట్యా నిర్ణయించవలసిన హంశమనీ ఆయన అన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 25 న లోకసభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ అదే విషయం చెప్పేరు. కొలంబో ప్రతిపాదనల దృష్ట్యా మాక్‌మోహన్‌రేఖవరకూ భారత సైన్యాలు పంపేటందుకు అధికారం వున్నదనీ, అయితే సేనల నెక్కడ మోహరించాలో నిర్ణయించేది సైన్యాధికారులనీ ఆయన అన్నారు.

అహమ్మదాబాద్‌లో రోదసీ యాత్రికులు

అహమ్మదాబాద్, నవంబరు 11

రేపు పునయం 11 గంటలకు సోవియట్ రోదసీయాత్రికులు మేజర్ ఆండ్రియన్ నికొలయేవ్, ఆయన భార్య వాలంటీనా నికొలయేవా అహమ్మదాబాద్ విమానాశ్రయంలో దిగుతారు. రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ హితేంద్ర దేశాయి, మేయర్ శ్రీ జయకృష్ణ భాయ్ హరివల్లభదాసులు వారికి స్వాగతం ఇస్తారు.

సోవియట్ రోదసీ యాత్రికులు నగరంలో ఒక్క రోజు వుంటారు. సబర్మతీ ఆశ్రమం, బాలవాటిక, ఫిజికల్ రీసెర్చి లేబరేటరీలను చూస్తారు.

పత్రికావిలేకరుల సభలోప్రసంగిస్తార